https://epaper.dksaardyamlochaatimpu.com

E-mail: dkchaatimpu80@gmail.com RNI. NO. APTEL/2008/26737

డీకే సార్థ్యంలో చాటింపు

తెలంగాణ దిన పత్రిక




హైదరాబాద్ సంపుటి : 17 సంచిక : 305 ఎడిటర్ : పూసాల శ్రీనివాస్ శనివారం, సెప్టెంబర్,5, 2026 పేజీలు : 8 వెల : రూ.1/-

### ఆ పోస్టులతో మాకు సంబంధం లేదు

# కొండా సురేఖ స్పష్టీకరణ

- తన పేరుతో సర్క్యులేట్ అవుతున్న పోస్టులను ఖండించిన కొండా సురేఖ
- క్రమశిక్షణ చర్యల కింద కేబినెట్ నుంచి సురేఖకు ఉద్వాసన
- కుమార్తె వ్యాఖ్యలపై ఇచ్చిన షోకాజ్ నోటీసుతో మొదలైన వివాదం
- అధిష్ఠానాన్ని బ్లాక్ మెయిల్ చేసి తనను తొలగించారని రేవంత్ రెడ్డిపై ఆరోపణ
- కాంగ్రెస్ పార్టీని వీడేది లేదని స్పష్టం చేసిన మాజీ మంత్రి



**హైదరాబాద్,సెప్టెంబర్,4:**

తెలంగాణ కేబినెట్ నుంచి ఉద్వాసనకు గురైన కొండా సురేఖ, తన పేరుతో సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. తనకుటుంబానికి సంబంధం లేని కొన్ని పోస్టులు వివిధ సోషల్ మీడియా వేదికలపై సర్క్యులేట్ అవుతున్నాయని, వాటితో తమకు ఎలాంటి సంబంధం లేదని శుక్రవారం ఆమె 'ఎక్స్' వేదికగా స్పష్టం చేశారు. "త్వరలో బిగ్ అప్‌డేట్", "నిరీక్షణకు తెరపడనుంది" వంటి వ్యాఖ్యలతో ఉన్న పోస్టులు తన దృష్టికి వచ్చాయని, వాటిని ఎవరూ నమ్మవద్దని కోరారు. తన అధికారిక సోషల్ మీడియా ఖాతాల వివరాలను సైతం ఆమె పంచుకున్నారు.మంత్రి పదవి నుంచి తనను తొలగించిన మరుసటి రోజే ఈ ప్రచారం జరగడం గమనార్హం. క్రమశిక్షణా రాహిత్యం ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సిఫార్సు మేరకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా గురువారం కొండా సురేఖను కేబినెట్ నుంచి తొలగిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు.కాంగ్రెస్ అధిష్ఠానం ఆమోదం పొందిన తర్వాతే సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. గత రెండు, మూడు రోజులుగా ఢిల్లీలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌లతో సహా రాష్ట్ర నాయకత్వంతో అధిష్ఠానం జరిపిన సంప్రదింపుల తర్వాత ఈ చర్యలు తీసుకున్నారు.

గత నెలలో వరంగల్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేశారు. సీఎం కుటుంబ సభ్యులపై అవినీతి ఆరోపణలు కూడా చేశారు. వచ్చే ఎన్నికల్లో పరకాల నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికే ఓటు వేయాలని సీఎం పిలుపునివ్వడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకాశ్ రెడ్డి బరిలో ఉన్నా, తాను పరకాల నుంచి పోటీ చేస్తానని సుస్మిత ప్రకటించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో పార్టీ క్రమశిక్షణ సంఘం సురేఖకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. తన కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయలేరని సురేఖ ఇచ్చిన సమాధానంపై పార్టీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. క్రమశిక్షణ సంఘం ఆమెపై కఠిన చర్యలకు సిఫార్సు చేసింది. కాగా,కేబినెట్ నుంచి తనను తొలగించడాన్ని కొండా సురేఖ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని సీఎం రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేసి తనను తొలగించారని ఆమె ఆరోపించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,ఎంపీ వేం నరేందర్ రెడ్డి ఈ కుట్ర వెనుక ఉన్నారని విమర్శించారు. అయితే, తాను, తన భర్త కొండా మురళి కాంగ్రెస్ పార్టీని వీడబోమని ఆమె స్పష్టం చేశారు. బీజేపీలోచేరడం లేదా కొత్త పార్టీ పెట్టడం వంటి ప్రచారాన్ని తోసిపుచ్చుతూ "నేను ఎక్కడికీ వెళ్లడం లేదు" అని స్పష్టం చేశారు.

## మద్యం మత్తులో

# మహిళపై అత్యాచారయత్నం..

### కామాంధుడికి బుద్ధి చెప్పిన వీధికుక్క.. సీసీటీవీలో రికార్డైన షాకింగ్ దృశ్యం..!

**మతిస్థిమితం లేని మహిళపై లైంగిక దాడికి యత్నించిన మైనర్**
**అడ్డుకుని, నిందితుడిని కరిచి తరిమిన వీధికుక్క**
**కోయంబత్తూరులో సీసీటీవీ ఫుటేజ్‌తో వెలుగులోకి వచ్చిన ఘటన**
**నిందితుడిని అరెస్ట్ చేసి అబ్జర్వేషన్ హోంకు పంపిన పోలీసులు**




కోయంబత్తూరు,సెప్టెంబర్,4:

తమిళనాడులోని కోయంబత్తూరులో జరిగిన ఓ ఘటన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. మతిస్థిమితం లేని మహిళపై ఓ మైనర్ బాలుడు లైంగిక దాడికి ప్రయత్నించగా, వీధికుక్క అడ్డుకుని ఆమెను కాపాడింది. విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఈ శునకం చర్య, అక్కడే ఉన్న సీసీటీవీ కెమెరాలో రికార్డ్ కావడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారి, ఆ శునకంపై ప్రశంసల వర్షం కురిపిస్తోంది.

వివరాల్లోకి వెళితే.. కోయంబత్తూరు సమీపంలోని తుడియలూరు వద్ద ఉన్న రైల్వే ఓవర్‌బ్రిడ్జి సర్వీస్ రోడ్డులో గురువారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. మతిస్థిమితం లేని ఓ మహిళ రోడ్డు పక్కన వీధికుక్క దగ్గర కూర్చుని ఉంది. అదే సమయంలో, మద్యం మత్తులో ఉన్న 17 ఏళ్ల బాలుడు అక్కడికి వచ్చాడు. మొదట ఆ కుక్కను అక్కడి నుంచి తరిమేందుకు ప్రయత్నించాడు. ఆ తర్వాత మహిళపై లైంగిక దాడికి ఒడిగట్టడంతో ఆమె గట్టిగా కేకలు వేసింది.

ఆమె అరుపులు విన్న వెంటనే ఆ కుక్క స్పందించింది. అది ఒక్కసారిగా ఆ బాలుడిపై దాడి చేసి, అతని కాళ్లను కరిచింది. దాని దాడికి భయపడిన నిందితుడు అక్కడి నుంచి పరుగులు పెట్టగా, అది అతడిని కొంత దూరం వరకు తరిమింది. ఈ దృశ్యాలన్నీ సమీపంలోని సీసీటీవీ కెమెరాలో స్పష్టంగా నమోదయ్యాయి.

ఈ ఫుటేజ్ ఆధారంగా పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు. నిందితుడిని అదే రోజు గుర్తించి అరెస్ట్ చేశారు. అనంతరం అతడిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం అబ్జర్వేషన్ హోంకు తరలించింది. ఈ ఘటనపై పోలీసులు తదుపరి విచారణ జరుపుతున్నారు. కాగా, ఈ వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ కావడంతో నెటిజన్ల నుంచి తీవ్రస్పందన వస్తోంది. అబల అని కూడా చూడకుండా దాడికి యత్నించిన యువకుడిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, నిస్సహాయురాలైన మహిళను కాపాడిన శునకంపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వీధికుక్కలు కూడా సమాజానికి ఎంతగా ఉపయోగపడతాయో ఈ ఘటనే నిదర్శనమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రజా భద్రత, వీధి జంతువుల పట్ల వ్యవహరించాల్సిన తీరుపై కూడా విస్తృతమైన చర్చ జరుగుతోంది.

# ట్రంప్ దృష్టిలో మోదీ అగ్రస్థానంలో ఉంటారు..

- అమెరికా రాయబారి ఆసక్తికర వ్యాఖ్యలు!
- మోదీని కలవడానికి ట్రంప్ ఆసక్తిగా ఉన్నారన్న సెర్గియో గోర్
- డిసెంబర్‌లో జీ20 సదస్సు కోసం అమెరికా పర్యటనకు మోదీ
- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం త్వరలో ఖరారయ్యే సూచనలు
- 500 బిలియన్ డాలర్ల వాణిజ్య లక్ష్యం భారత్ విశ్వసనీయ రక్షణ భాగస్వామి అన్న గోర్



**న్యూఢిల్లీ,సెప్టెంబర్,4:**

జీ20 సదస్సు కోసం భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా వెళ్లనున్న నేపథ్యంలో ఇరుదేశాల మధ్య కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. మోదీని కలవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతగానో కోరుకుంటున్నారని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. డిసెంబర్‌లో ఫ్లోరిడాలో జరిగే జీ20 సదస్సు కేవలం బహుపాక్షిక సమావేశాలకే పరిమితం కాకపోవచ్చని ఆయన వ్యాఖ్యానించారు. ట్రంప్‌దృష్టిలో మోదీ స్నేహితుడని, 35 మంది నేతలు వస్తే ఎవరిని కలవాలనుకుంటారని అడిగితే.. మోదీ ఆయన జాబితాలో అగ్రస్థానంలో ఉంటారని గోర్ చెప్పారు. 2020లో భారత పర్యటనను ట్రంప్ ఇప్పటికీ ఎంతో ఇష్టంగా గుర్తుచేసుకుంటున్నారని, వచ్చే ఏడాది ఆయన భారత్‌కు వచ్చే అవకాశం కూడా ఉందని సంకేతాలు ఇచ్చారు. అమెరికా–భారత్ సంబంధాలు ఇతర దేశాలు అసూయపడే రీతిలో ఉన్నాయని వ్యాఖ్యానించారు. భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందంపై కూడా గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు తర్వాత చర్చలను మళ్లీ కొనసాగిస్తున్నామని, ఒప్పందం "చాలా దగ్గర్లోనే ఉంది" అని తెలిపారు. రాబోయే కొన్ని నెలల్లో ఒప్పందం ఖరారవుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు 240 బిలియన్ డాలర్లు ఉండగా.. దీన్ని 500 బిలియన్ డాలర్లకు పెంచాలని మోదీ, ట్రంప్ లక్ష్యంగా పెట్టుకున్నారు. భారత స్థిరత్వం కీలకం: భారత్ ఆర్థికంగా బలపడటం అమెరికాకు కూడా ప్రయోజనకరమని గోర్ అన్నారు. మోదీ దేశానికి స్థిరత్వాన్ని అందిస్తున్నారని ప్రశంసించారు. అమెరికా కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెంచుతున్నాయని, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి సంస్థలు డేటా సెంటర్లు, ఏఐ కేంద్రాలు, ఔషధ రంగాల్లో విస్తరిస్తున్నాయని చెప్పారు. అమెరికాలోకి కొత్తగా 24 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడంలోనూ రాయబార కార్యాలయం సహకరించిందన్నారు. భారత్ తమకు విశ్వసనీయమైన రక్షణ భాగస్వామి అని గోర్ పేర్కొన్నారు. రక్షణ సంబంధాలు కేవలం ఆయుధాల కొనుగోళ్లకే పరిమితం కావని, పరస్పర విశ్వాసం కూడా కీలకమని చెప్పారు. జావెలిన్ క్షిపణి ప్రాజెక్టు, అపాచీ హెలికాప్టర్ల సరఫరా, మరిన్ని రక్షణ పరికరాలపై చర్చలను ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు.

# మద్దూరు మున్సిపల్ కేంద్రంలో రేవంత్ పర్యటన

### కొడంగల్ నియోజకవర్గంలో డిగ్రీ, గురుకుల భవన నిర్మాణాలను పరిశీలించిన సీఎం
### వచ్చే విద్యా సంవత్సరం నుంచే తరగతులు అందుబాటులోకి రావాలని ఆదేశం
### భూములిచ్చిన దాతలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్న సీఎం

**హైదరాబాద్,సెప్టెంబర్,4:**

తన సొంత నియోజకవర్గమైన కొడంగల్ పరిధిలోని మద్దూరు మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో విచ్చేసిన ఆయన, మద్దూరులో రూపుదిద్దుకుంటున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గురుకుల భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో స్వయంగా తనిఖీ చేశారు. నిర్మాణంలో ఉన్న డిగ్రీ కళాశాల భవనాన్ని మార్చి నెలలోగా వేగవంతంగా పూర్తి చేసి, వచ్చే విద్యా సంవత్సరం నుంచే విద్యార్థులకు తరగతులు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణాల పురోగతిని పరిశీలించిన రేవంత్ రెడ్డి... కళాశాల ప్రాంగణాన్ని మరింత విశాలంగా తీర్చిదిద్దేందుకు పక్కనే ఉన్న స్థలాన్ని వెంటనే సర్వే చేసి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంకను ఆదేశించారు. ఇదే సమయంలో గురుకుల భవన నిర్మాణానికి తమ అమూల్యమైన సొంత భూములను ఉచితంగా అందించిన దాతల ఉదారతను అభినందిస్తూ, వారికి వెంటనే 'ఇందిరమ్మ ఇళ్లు' మంజూరు చేయాలని అధికారులకు స్పష్టమైన సూచనలు



చేశారు. నిర్మాణ పనుల్లో ఎట్టిపరిస్థితుల్లోనూ నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు.

# దమ్ముంటే హరీశ్ రావు భార్య నాపై పోటీ చేయాలి: కవిత

### *తనపై ఎవరు పోటీ చేసినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానన్న కవిత*
### *తాను సీఎం కావాలని కోరుకుంటున్నానని వెల్లడి*
### *బిజేపీతో హరీశ్ రహస్య ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆరోపణ*

తెలంగాణలో రాజకీయ ప్రత్యర్థుల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు తీవ్ర స్థాయికి చేరాయి. నూతనంగా తెలంగాణ రక్షణ సేన పార్టీని స్థాపించిన కల్వకుంట్ల కవిత... బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు లక్ష్యంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో ధైర్యముంటే హరీశ్‌రావు తన భార్యను తనపై పోటీకి దింపాలని బహిరంగ సవాల్ విసిరారు. తనపై ఎవరు పోటీ చేసినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించిన కవిత... హరీశ్‌రావు నేరుగా బరిలోకి రాకుండా తెరవెనుక రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.

అవసరమని భావిస్తే రాజకీయాలను పక్కనపెట్టి ఆయన తన భార్యను బరిలోకి దించవచ్చని, ఆమె తనపై పోటీ చేసినా స్వాగతిస్తానని స్పష్టం చేశారు. గతంలో సిద్దిపేట నుంచి హరీశ్‌రావుపై పోటీ చేస్తానని చెప్పిన మాటను గుర్తు చేసిన కవిత... వచ్చే ఎన్నికల్లో తాను సిద్దిపేట లేదా బోధన్ నియోజకవర్గాల నుంచి పోటీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుం టున్నట్లు సంకేతాలిచ్చారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి




పదవిపై తన ఆకాంక్షను కవిత బహిరంగంగా వెల్లడించారు. తాను సీఎం కావాలని అనుకుంటున్నానని, ఆ పదవికి హుందాతనం, గౌరవంచాలా ముఖ్యమని వ్యాఖ్యానించారు. హరీశ్‌రావు బీజేపీతో రహస్య ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆరోపించారు.

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

### గోపిక, చిన్ని కృష్ణుడు వేషధారణలతో అలరించిన చిన్నారులు







హైదరాబాద్, (డీకే చాటింపు) :

శ్రీకృష్ణాష్టమి రోజు చిన్న పిల్లల సందడి అంతా ఇంత కాదు. ఇంట్లో చిన్న పిల్లలు ఉన్న వాళ్లు.. తమ బిడ్డలను కన్నయ్యలా అలంకరించి మురిసిపోతారు. నగరంలోని పలు కాలనీలలో శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ సందర్భంగా ఈ దృశ్యాలే కన్పించాయి. కృష్ణుడి వేషధారణలో చిన్నారి బాల బాలికలు సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా జన్మాష్టమి వేడుకలను జరుపుకున్నారు. చిటిపొట్టి చిన్నారుల తల్లిదండ్రులు తమ పిల్లలకు కృష్ణుడు, గోపిలు, యశోద వంటి వేషధారణలతో కృష్ణాష్టమి సంబరాలను జరుపుకున్నారు. మగ పిల్లలకు కృష్ణుడి వేషం, ఆడ పిల్లలను గోపికలా తయారుచేసి తల్లిదండ్రులు సంతోషించారు. కొన్ని ప్రాంతాల్లో స్కూల్స్ లో కూడా కృష్ణాష్టమి సంబరాలను నిర్వహించారు. తమ స్టూడెంట్స్ కు కృష్ణుడి గోపికల వేషాలు వేసి వేడుకలను జరిపారు.చిన్నారులు గోపిక, శ్రీకృష్ణ వేషధారణలతో ఆకట్టుకున్నారు.

# మద్దూరులో పలు అభివృద్ధి పనులను పరిశీలించిన సీఎం

-అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి...

-పనులు నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే బాధ్యులపై చర్యలు...

-గురుకుల పాఠశాల నిర్మాణానికి స్థలం ఇచ్చిన దాతలకు ఇందిరమ్మ ఇండ్లు...

-మద్దూరు పర్యటనలో సీఎం ఏ.రేవంత్ రెడ్డి... -కార్యకర్తల దగ్గరికి వెళ్లి ఫోటోలు దిగిన సీఎం... -గంట పది నిమిషాల పాటు కొనసాగిన సీఎం పర్యటన...





**నారాయణపేట,(డీకే చాటింపు):** నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూరు మండల కేంద్రంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పరిశీలించారు.శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల 53 నిమిషాలకు హెలికాప్టర్ ద్వారా మద్దూర్ కుచేరుకున్న సీఎం జిల్లా అధికారులతో కలిసి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. దాదాపు గంట పది నిమిషాల పాటు మద్దూరులో సీఎం పర్యటన కొనసాగింది. ఒకవైపు అభివృద్ధి పనులను పరిశీలిస్తూ..మరోవైపు తమ కోసం వేచి ఉన్న పార్టీ శ్రేణుల దగ్గరికి సీఎం నేరుగా వెళ్లి వారితో కలిసి గ్రూప్ ఫోటోలు దిగి పార్టీ శ్రేణులను సంతోష పెట్టారు.దాంతో కార్యకర్తల ఆనందానికి అవధులు లేవని చెప్పవచ్చు.మద్దూరుకు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డికి జిల్లా కలెక్టర్ ప్రియాంక హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.అనంతరం సీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కళాశాల భవన నిర్మాణ నమూనా చిత్రపటాన్ని పరిశీలించిన సీఎం,భవన నిర్మాణానికి కేటాయించిన స్థలం,నిర్మాణ విస్తీర్ణం,తరగతి గదులు, ప్రయోగశాలలు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.మొత్తం 4 ఎకరాల స్థలంలోని 13,670 చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడుఅంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నట్లు ఈడబ్ల్యూఐడీసీ ఎం.డీ. గణపతిరెడ్డి సీఎంకు వివరించారు.అనంతరం భవనం లోపల జరుగుతున్న నిర్మాణపు పనులను పరిశీలించారు.కళాశాల భవనం పక్కన ప్రధాన రహదారి వైపు ఉన్న అదనపు భూమిని సర్వే చేయించాలని,అది పట్టా భూమి అయితే కొనుగోలు చేసి కళాశాలకు విశాలమైన ప్రాంగణం,ప్రహరీ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్ ప్రియాంకకు సూచించారు.వచ్చే మార్చి నెలలోపు కళాశాల భవన నిర్మాణ పనులను పూర్తి చేసి,వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మద్దూరు ప్రాంతంలో చేపడుతున్న అన్ని అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో,నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

**గురుకుల బాలికల పాఠశాల నిర్మాణ పనుల పరిశీలన...**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనుల పరిశీలన అనంతరం సీఎం ఏ.రేవంత్ రెడ్డి రోడ్డు మార్గంలో చింతల్ దిన్నె వైపు కొనసాగుతున్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాల నిర్మాణపు పనులను కూడా పరిశీలించారు.నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి,నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.పనుల్లో జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేయాలని,నాణ్యత విషయంలో రాజీ ప్రతి పడవద్దని సూచించారు. పనులు నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా లేకపోతే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. గురుకుల పాఠశాల నిర్మాణానికి స్థలం ఇచ్చిన దాతలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీఎం ఆదేశించారు.ముఖ్యమంత్రి మద్దూరుకు చేరుకున్న సందర్భంగా పట్టణంలో అభిమానులు,ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో సీఎం ప్రధాన కార్యదర్శి శ్రీధర్, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయ్ కుమార్,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను,డీఆర్వో రాజేశ్వరి, మద్దూరు మున్సిపల్ చైర్ పర్సన్ సరస్వతీ,మద్దూరు మాజీ జెడ్పీటీసీ రఘుపతి రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ నర్సిములు,వీరేశ్ గౌడ్,స్థానిక ప్రజా ప్రతినిధులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉమ్మడి జిల్లా తండాలలో సాంప్రదాయ బద్ధంగా కృష్ణాష్టమి వేడుకలు



**నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ నాలుగు (డీకే చాటింపు):** నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కాయతి లంబాడాలు, లంబాడాలు వారి వారి తండాలలో ఘనంగా వేడుకలు జరుపుతున్నారు. తరతరాలుగా వస్తున్న ఈ ఆచారాన్ని ప్రస్తుత కాలంలో కూడా తండాలలో ఆచరించడం ప్రత్యేక ఆకర్షణ, మన సాంప్రదాయాలను వీడకుండా అభివృద్ధి పథంలో నడవడం మంచిదని తాండాలోని మహిళలు అంటున్నారు. కామారెడ్డి జిల్లాలోని గాంధారి, ఎల్లారెడ్డి, లింగంపేట్ ,పిట్లం, కొడపుగల్, బిచ్కుంద, జుక్కల్, నిజామాబాద్ జిల్లాలోని పెద్దగుట్ట ,జాకోర గొల్ల గుట్ట, తదితర తండాలలో వేడుకలు జరుపుతున్నారు. సాంప్రదాయ దుస్తులు ధరించి ఇంటిల్లిపాది కలసి పొలము, చెరువు ,తదితర ప్రాంతాల నుండి మట్టిని, బావుల నుండి నీటిని తీసుకువచ్చి కృష్ణ ప్రతిమలను చేసి వివిధ పూలతో అలంకరించి పూజలు చేశారు. వివిధ రకాల పిండి వంటలు "మాల్ పూరి "తీపి పదార్థాలను నైవేద్యంగా సమర్పిస్తారు. రెండు రోజులపాటు పూజలు నిర్వహించి మట్టి ప్రతిమలను చెరువులలో నిమజ్జనం చేస్తారు. శ్రీ కృష్ణాష్టమి తండాలలో ప్రత్యేకంగా గ్రామ వాసులు అందరు కలిసి సాంప్రదాయ నృత్యాలు చేస్తూ సంబరాల్లో మునిగి తేలుతున్నారు. సామాజిక కార్యకర్తలు మోహన్ ,మదన్, చర్మల్ తాండ సర్పంచ్ దేవి సింగ్, గొల్లడి తాండ సర్పంచ్ సవిత, కాయితి తాండ సర్పంచ్ జరపల నాజీ, తదితర తండాల పెద్దలు కృష్ణాష్టమి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.


# జుక్కల్ సమీపంలో ఆర్టీసీ బస్సు బోల్తా

- ప్రమాదంపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి

- బస్సు డ్రైవర్ మృతి తీవ్రంగా కలిచివేసింది

క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం







**నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 4 (డీకే చాటింపు):**కామారెడ్డి జిల్లాజుక్కల్ ఎక్స్ రోడ్ దాటి బిచ్కుంద సమీపంలో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైన ఘటనపై రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.హైదరాబాద్-1 డిపోకు చెందిన బస్సు నంబర్ యూ340030 (ఎక్స్‌ప్రెస్), సర్వీస్ నంబర్ దీజఖ3, హైదరాబాద్ నుంచి బిచ్కుంద వెళ్తుండగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో బిచ్కుంద సమీపంలో రోడ్డు పక్కన ఉన్న డివైడర్‌ను ఢీకొని బోల్తా పడింది.ప్రమాద ఘటనపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఎండీ, జిల్లా కలెక్టర్,ఎస్పీలతో ఫోన్‌లో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలు, ప్రస్తుతం పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రమాదంలో బస్సు డ్రైవర్ అంజనేయులు బస్సు కింద చిక్కుకుని మృతి చెందడం తనను తీవ్రంగా కలిచివేసిందని మంత్రి పేర్కొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.బస్సులో మొత్తం 13 మంది ప్రయాణికులు ఉన్నారని, వారందరూ సురక్షితంగా బయటపడ్డప్పటికీ కొంతమందికి స్వల్ప గాయాలయ్యాయని అధికారులు మంత్రికి వివరించారు. గాయపడిన ప్రయాణికులను అంబులెన్స్‌ల ద్వారా సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు నాణ్యమైన వైద్యం, మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అవసరమైన అన్ని వైద్య సహాయ చర్యలను తక్షణమే చేపట్టాలని సూచించారు.అలాగే, ఆర్ఎం నేతృత్వంలో అధికారులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించాలని,బాధితులకు అవసరమైన అన్ని విధాలుగా అండగా నిలవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై పూర్తి వివరాలను తెలుసుకుని, బాధితులకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు.

# లక్ష్మీదేవి కటాక్షం అందరిపై ఎల్లప్పుడు ఉండాలి

- భక్తిశ్రద్ధలతో ఘనంగా వరలక్ష్మి వ్రతం

- చిలుక మధుర ఉపేందర్ రెడ్డి



**మహేశ్వరం సెప్టెంబర్ 4 (డికె చాటింపు)**లక్ష్మీదేవి కటాక్షం అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని రంగారెడ్డి జిల్లా డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుక మధుర ఉపేందర్ రెడ్డి అన్నారు. ఆర్కే పురం లోని ఐ టి డి ఎస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ , రామకృష్ణాపురం మహిళా సంఘం ఆధ్వర్యంలో రాఘవచార్యులు పర్యవేక్షణలో చిలుక మధుర ఉపేందర్ రెడ్డి సహకారంతో వరలక్ష్మి అమ్మవారి వ్రతం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి హాజరయ్యారు. అనంతరం చిలుక మధుర ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ వరలక్ష్మి వ్రతం రోజున లక్ష్మీదేవిని పూజిస్తే అష్టలక్ష్ముల ఆశీస్సులు లభిస్తాయని అన్నారు. శ్రావణమాసం చివరి శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని,వరలక్ష్మీ వ్రతం తో కుటుంబంలో ఐశ్వర్యం, సుఖశాంతులు, ఆరోగ్యం, సౌభాగ్యం కోసం చేసుకునే ముఖ్య పండుగ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు అన్నపూర్ణ, ఉపాధ్యక్షురాలు రాధ , కార్యదర్శి శకుంతల , వర్కింగ్ ప్రెసిడెంట్ మౌనిక , జాయింట్ సెక్రటరీ మాధవి , కోశాధికారి రాణి , ఆర్గనైజర్ సరిత , ఈసీ సభ్యులు సుజాత , ఉషారాణి ,జ్యోతి , సురేఖ,పద్మ , కాలనీ సభ్యులు విజయలక్ష్మి , నీలిమ, పున్న నిర్మల, సంఘం సభ్యులు రామారావు, వెంకటేశ్వర్లు, నరహరి, సత్యనారాయణ, గణేష్ బాబు, భగత్, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి మంత్రి పదవి,మంత్రి వాకిటి శ్రీహరికి డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలి


-తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలి...

-బీసీలకు మరింత రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలి...

-సీఎం రేవంత్ రెడ్డిని కోరిన జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎం.డి సలీం...







**నారాయణపేట,(డీకే చాటింపు):** తెలంగాణ రాష్ట్రంలో యువతకు ప్రాధాన్యతనిస్తూ నారాయణపేట నియోజకవర్గ యువ ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం పర్ణిక రెడ్డికి రాష్ట్ర మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని, అలాగే బీసీ వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించేలా మంత్రి వాకిటి శ్రీహరికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బాధ్యతలు అప్పగించాలని నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎం.డిసలీం సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.ఈ మేరకు శుక్రవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో సలీం మాట్లాడుతూ 30 ఏళ్ల వయసులోనే ఎమ్మెల్యేగా సంచలన విజయం సాధించి నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న డాక్టర్ పర్ణిక రెడ్డికి మంత్రి పదవి కల్పిస్తే యువత,మహిళలు, కొత్త తరం నాయకత్వానికి కాంగ్రెస్ పార్టీ మరింత ప్రోత్సాహం ఇచ్చినట్లవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అత్యంత వెనుకబడిన నారాయణపేట జిల్లా నుంచి ఇప్పటికే మంత్రి వాకిటి శ్రీహరి ప్రాతినిధ్యం వహిస్తున్నారని, బడుగు బలహీన వర్గాల నాయకుడిగా ఉన్న మంత్రికి రాష్ట్రంలో గణనీయమైన జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గానికి సముచిత ప్రాధాన్యతనిస్తూ ఉప ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని కోరారు.దీనివల్ల బీసీ వర్గాలకు మరింత రాజకీయ ప్రాతినిధ్యం లభించడంతో పాటు సామాజిక న్యాయానికి బలం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రంలో అత్యంత వెనుక బడిన నారాయణపేట జిల్లా అభివృద్ధి కోసం,యువత ఆకాంక్షలు,మహిళలు,బీసీ వర్గాల రాజకీయ ప్రాతినిధ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే చిట్టెంపర్ణిక రెడ్డికి మంత్రి పదవి, మంత్రి వాకిటి శ్రీహరికి ఉప ముఖ్యమంత్రి పదవి కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని ఎం.డి సలీం విజ్ఞప్తి చేశారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో పాల్గొన్న ఎస్.ఎస్.కాన్సెప్ట్ హైస్కూల్ విద్యార్థులు..


కరస్పాండెంట్ రమేష్ వెల్లడి



**హనుమకొండ సెప్టెంబర్ 04 (డీకే చాటింపు)**గ్రేటర్ వరంగల్ 54 వ డివిజన్ పోచమ్మకుంట లోని ఎస్.ఎస్.కాన్సెప్ట్ హైస్కూల్లోశ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలనుఅత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఎస్.ఎస్.కాన్సెప్ట్ హైస్కూల్ కరస్పాండెంట్ జీ. రమేష్ మీడియాకు శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో శ్రమకోర్చి చిన్నారులను శ్రీకృష్ణుడు, రాధ మరియు గోపికల వేషధారణలో తయారు చేసుకొని పాఠశాలకు తీసుకుని వచ్చి శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు .విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయన్నారు. శ్రీకృష్ణుని జీవిత విశేషాలు,గీతా సారాంశంఆయన బోధనలు భారతీయ సంస్కృతి,సా ంప్రదాయా ల విశిష్టత,గొప్పతనాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణలో ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థుల నృత్యాలు, భక్తి గీతాలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకుమరింత శోభను తీసుకువచ్చాయన్నారు. ఇటువంటి పండుగల ద్వారా విద్యార్థుల్లో సోదర భావం,ఇచ్చిపుచ్చుకునే ధోరణి, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపట్ల గౌరవ భావం పెంపొందుతుందని కరస్పాండెంట్ రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు సిబ్బంది, తదితరులు,పాల్గొన్నారు.

# ఈ భువిపై అవతరించిన అవతార పురుషుడు శ్రీకృష్ణ భగవానుడు

- నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్





**ఎల్బీనగర్, సెప్టెంబర్ 4( డీకేచాటింపు)**శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని నాగోల్ డివిజన్ పరిధిలో భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ భగవానుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం ఈ భువిపై అవతరించిన అవతార పురుషుడు శ్రీకృష్ణ భగవానుడు అని అన్నారు. శ్రీకృష్ణుడి బోధనలు మానవాళికి సత్యం, ధర్మం, న్యాయం, కర్తవ్యనిష్ఠతో జీవించేందుకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా హిందూ బంధువులందరికీ శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో శ్రీకృష్ణ భగవానుడి ఆశీస్సులు ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ధర్మం ఉన్నచోటే విజయం ఉంటుంది.. శ్రీకృష్ణుడి మార్గంలో నడుస్తూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి'' అని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.అనంతరం భక్తులు, స్థానిక ప్రజల కోసం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, భక్తులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణ భగవానుడి ఆశీస్సులు పొందారు.


డీకే సారథ్యంలో
చాటింపు
తెలంగాణ దిన పత్రిక
శనివారం, సెప్టెంబర్,5, 2026

# యుద్ధ అంచున ప్రపంచం

పశ్చిమాసియాలో మళ్లీ సంగ్రామ మేఘాలు కమ్ముకొంటున్నాయి. "ఆపరేషన్ ఎపిక్ ఫూరీ" పేరుతో కొనసాగుతున్న అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్త సైనిక చర్యలు, వాటికి ప్రతిస్పందనగా ఇరాన్ చేసిన ప్రతిఘటన ప్రకటనలు, ఐక్యరాజ్య సమితి భద్రతామండలి అత్యవసర సమావేశం ఈ సమస్త పరిణామాలు ప్రపంచ రాజకీయ రంగాన్ని కుదిపేస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమ దేశ రక్షణకు ముప్పు కలిగించే శక్తులను అడ్డుకోవడంలో వెనుకాడబోమని స్పష్టం చేయగా, ఇరాన్ విదేశాంగ మంత్రి హ్సస్సేన్ అమీరాబాద్ డొల్లాహియన్ తమ దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడంలో ఎటువంటి రాజీ ఉండదని ఘాటుగా ప్రకటించారు. మాటల స్థాయిలో ప్రారంభమైన ఈ ప్రతిస్పందనలు క్రమంగా సైనిక కదలికల రూపంలోనూ వ్యక్తమవుతున్నాయి. ఈ ఉద్రిక్తతకు ప్రధాన కారణంగా ఇరాన్ అణు కార్యక్రమాన్ని అమెరికా, ఇజ్రాయిల్ పేర్కొంటున్నాయి. 2015 సంవత్సరంలో కుదిరిన ఉమ్మడి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక ఒప్పందం ప్రకారం ఇరాన్ అణు శక్తి అభివృద్ధిని నియంత్రించేందుకు అంతర్జాతీయ పర్యవేక్షణకు అంగీకరించింది. అయితే ఆ ఒప్పందం నుంచి అమెరికా వైదొలిగిన తర్వాత అనుమానాలు మళ్లీ పెరిగాయి. ఇరాన్ యురేనియం శుద్ధీకరణ స్థాయిని పెంచుతోందన్న ఆరోపణలతో ఇజ్రాయిల్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. తమ భద్రతకు ప్రత్యక్ష ముప్పు ఏర్పడుతుందనే భావనతో ఇజ్రాయిల్ ఇరాన్‌లోని కొన్ని అణు కేంద్రాలపై గగనతల దాడులు నిర్వహించినట్లు వార్తలు వెలువడ్డాయి. అమెరికా కూడా ఈ చర్యలకు మద్దతు తెలుపుతున్నదనే అభిప్రాయం బలపడుతోంది. ఇరాన్ మాత్రం తన అణు కార్యక్రమం పూర్తిగా శాంతియుత అవసరాలకేనని, విద్యుత్ ఉత్పత్తి మరియు శాస్త్రీయ పరిశోధనల కోసమేనని స్పష్టం చేస్తోంది. అంతర్జాతీయ అణుశక్తి పర్యవేక్షణ సంస్థ పర్యవేక్షణలోనే తమ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని పేర్కొంటోంది. అయితే ఇజ్రాయిల్ దృష్టిలో ఇరాన్ అణు సామర్థ్యం భవిష్యత్తులో ప్రాణాంతక ముప్పుగా మారే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అమెరికా?ఇజ్రాయిల్ చర్యలు రక్షణాత్మక చర్యలేనని వారు వాదిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అత్యవసర సమావేశం నిర్వహించి తక్షణ సంగ్రామ విరమణకు పిలుపునిచ్చింది. చర్చల ద్వారానే సమస్య పరిష్కారం సాధ్యమని సభ్యదేశాలు అభిప్రాయపడ్డాయి. రష్యా, చైనా వంటి దేశాలు ఈ దాడులను తీవ్రంగా ఖండించగా, యూరోపియన్ దేశాలు పరిస్థితి అదుపు తప్పకూడదని హెచ్చరించాయి. ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి శాంతి సాధనకే ప్రాధాన్యం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అయితే భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశాల మధ్య ఉన్న విభేదాలు ఏకాభిప్రాయ నిర్ణయానికి అడ్డంకిగా నిలుస్తున్నాయి. గల్ఫ్ ప్రాంత దేశాలు అత్యవసరంగా సమావేశ మవడం పరిస్థితి తీవ్రతను స్పష్టంగా తెలియ జేస్తోంది. సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఖతర్, కువైట్ వంటి దేశాలు తమ భూభాగం సంగ్రామ రంగంగా మారుతుందేమోనని ఆందోళన చెందుతున్నాయి. హోర్ముజ్ సముద్ర మార్గం ప్రపంచ చమురు రవాణాకు కీలక జీవనాధారం. ప్రపంచ చమురు సరఫరాలో పెద్ద భాగం ఈ మార్గం ద్వారా సాగుతుందని అంచనాలు చెబుతున్నాయి. అక్కడ సైనిక ఘర్షణలు ఉద్ధృతమైతే ప్రపంచ ఇంధన సరఫరా వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటుంది. ఇప్పటికే చమురు ధరల్లో పెరుగుదల సూచనలు కనిపిస్తున్నాయి. జర్మనీ, బ్రిటన్ వంటి దేశాలు అమెరికాకు మద్దతుగా నిలిచే అవకాశమున్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయి. అయితే ప్రత్యక్ష సైనిక ప్రవేశంపై యూరోపియన్ వర్గాల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. మరోవైపు రష్యా, చైనా ఈ దాడులను ఆధిపత్య రాజకీయాల ప్రతిబింబంగా విమర్శిస్తున్నాయి. ఉక్రెయిన్ సంగ్రామం కారణంగా ఇప్పటికే పాశ్చాత్య దేశాలతో విభేదాలు ఉన్న రష్యా, ఈ సందర్భాన్ని వ్యూహాత్మకంగా వినియోగించుకునే అవకాశముంది. మూడవ ప్రపంచ సంగ్రామం సంభవిస్తుందా అన్న ప్రశ్న ఇప్పుడు గంభీరంగా వినిపిస్తోంది. ఒకవేళ అమెరికా?ఇజ్రాయిల్? యూరోపియన్ దేశాలు ఒకవైపు, ఇరాన్‌కు మద్దతుగా రష్యా?చైనా మరోవైపు నిలిస్తే ప్రపంచం రెండు శిబిరాలుగా విడిపోయే ప్రమాదం ఉంది. ఆధునిక సంగ్రామ స్వరూపం కేవలం భూయుద్ధంతో పరిమితం కాదు. క్షిపణి దాడులు, మానవ రహిత యంత్ర వాహనాల వినియోగం, సమాచార యుద్ధం, ఉపగ్రహ వ్యవస్థల విధ్వంసం, ఆర్థిక ఆంక్షలు?ఇవన్నీ సమాంతరంగా జరుగుతాయి. అణు ఆయుధాల వినియోగం అనే భయానక అంశం ప్రపంచాన్ని కుదిపేస్తోంది. అణు సంగ్రామం జరిగితే మానవజాతి, పర్యావరణం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు తిరుగులేని నష్టం సంభవిస్తుంది. ప్రపంచ ఇంధన మార్కెట్లపై ఈ సంగ్రామ ప్రభావం అత్యంత తీవ్రమైనదిగా ఉంటుంది. చమురు ధరలు పెరిగితే రవాణా వ్యయం, ఉత్పత్తి వ్యయం పెరుగుతాయి. అభివృద్ధి చెందుతున్న దేశాలు ద్రవ్యోల్బణంతో ఇబ్బందులు ఎదుర్కొంటాయి.

విలేకరులు కావలెను
రాజకీయ సంచలనాలకు ప్రతీకగా నిలిచిన
డీకే సారథ్యంలో చాటింపు తెలంగాణ దినపత్రిక
డీకే సారధ్యంలో చాటింపు దినపత్రికలో పనిచేయడానికి తెలంగాణాలోని అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో పనిచేయడానికి ఆసక్తి, అనుభవం గల విలేకరులు కావలెను.
సంప్రదించండి:
సెల్ : 9603754136 - 7386287837

# భారత ఆధునిక జీవశాస్త్ర పితామహులు భార్గవ



పుష్ప మిత్ర భార్గవ (పి.ఎం.భార్గవ) భారత దేశపు అగ్రశ్రేణి శాస్త్రవేత్తలలో ఒకరు. సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (అఅఓః) వ్యవస్థాపక డైరెక్టర్. భారత దేశంలో ఆధునిక జీవశాస్త్రం వాస్తుశిల్పిగా ప్రసిద్ధి చెందారు. భారత దేశంలో బయోటెక్నాలజీ రంగంలో మార్గదర్శకుడు మరియు "జెనెటిక్ ఇంజనీరింగ్" అనే పదాన్ని ఉపయోగించిన మొదటి వ్యక్తులలో ఒకరు. 70 వ దశకంలో బయోటెక్నాలజీ విభాగం ఏర్పాటులో భార్గవ కీలక పాత్ర పోషించారు. ఆయన హైదరాబాదులో మెడికల్ అవేర్ మరియు రెస్పాన్సిబుల్ సిటిజన్స్ ఛైర్మన్ కూడా. భార్గవ 1928 అజయ్మేరు ( రాజస్థాన్ ) లో ఒక మధ్య తరగతి కుటుంబంలో, వైద్యుడు, ప్రజారోగ్య నిపుణుడైన రామ్ చంద్ర భార్గవ, గాయత్రి భార్గవ దంపతులకు జన్మించారు. 29ఏళ్ళప్రాయంలో కుటుంబం వారణాసికి మారగా, నేరుగా తొమ్మిదవ తరగతికి నేరుగా బెసెంట్ థియోసాఫికల్ స్కూల్లో చేరారు. పాఠశాల తర్వాత, అతను ఆ సమయంలో ఉత్తర ప్రదేశ్‌లోని ఉత్తమ సంస్థలలో ఒకటైన క్వీన్స్ కాలేజీ నుండి ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. 1944 లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ తో బీఎస్సీ, 1446లో ఆర్గానిక్ కెమిస్ట్రీలో ఎమ్మెస్సీ అలాగే 1949 లో 21 సంవత్సరాల వయస్సులో సింథటిక్ ఆర్గానిక్ కెమిస్ట్రీలో పీ హెచ్ డీ పూర్తి చేశారు. ఆ తర్వాత హైదరాబాద్‌కు వచ్చి 1950 నుంచి 1953 మధ్య కాలంలో ప్రస్తుతం ఉన్న ఐఐసీటీలో, ఉస్మానియా యూనివర్సిటీలో పరోశధకుడిగా పనిచేశారు. తర్వాత 1953 నుంచి 56 వరకు అమెరికా వెళ్ళి అక్కడి యూనివర్సిటీ ఆఫ్ విస్కానిసన్, మెడిసన్‌లో ప్రఖ్యాత శాస్త్రవేత్త హెడెల్ బర్గర్‌తో కలిసి విస్తృతమైన పరిశోధనలు చేశారు. 1956– 57 వరకు లండన్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మెడికల్ రిసెర్చ్‌లో పనిచేసి, 1977లో ఇండియాకు వచ్చి తిరిగి హైదరాబాద్ లోని సెంట్రల్ లాబొరేటరీస్ ఫర్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్‌లో చేరారు. తర్వాత ఐఐసీటీలో పనిచేస్తూనే, ఆధునిక జీవశాస్త్ర విభాగాలలో పరిశోధన సంస్థ అయిన హైదరాబాద్ సెంటర్ ఆఫ్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీని స్థాపించారు. 1977 ఏప్రిల్ 1 న అది సెమీ అటానమస్ కేంద్రంగా స్థాపించ బడింది. 1990 లో డైరెక్టర్ పదవి నుంచి రిటైర్ అయ్యారు. భార్గవ యునైటెడ్ స్టేట్స్, యునైటెడ్ కింగ్‌డమ్, ఫ్రాన్స్, జర్మనీలలో పనిచేశారు. 50 కి పైగా దేశాలలో పర్యటించారు. భార్గవ భారత ప్రభుత్వ విధానాల గురించి బాగా తెలిసిన వ్యక్తి. నేషనల్ నాలెడ్జ్ కమిషన్‌లో వైస్ ఛైర్మన్ పదవిని పొందారు. జాతీయ భద్రతా సలహా మండలిలో సభ్యుడిగా, భారత ప్రభుత్వ జెనెటిక్ ఇంజనీరింగ్ అప్రైజల్ కమిటీలో భారత సుప్రీంకోర్టు నామినీగా పనిచేశారు. భార్గవ చాలాకాలంగా సైన్స్ మరియు హేతుబద్ధతను ప్రోత్సహించడంలో, మూఢనమ్మకాలను వ్యతిరేకించడంలో పాలు పంచు కున్నారు. 1946 లో శాస్త్రవేత్తల ట్రేడ్ యూనియన్‌గా స్థాపించబడిన అసోసియేషన్ ఆఫ్ సైంటిఫిక్ వర్కర్స్ ఇన్ ఇండియా (యాచిఎ) తో సంబంధం కలిగి ఉన్నారు. 1976 లో 42 వ రాజ్యాంగ సవరణలో భారతదేశ పౌరుల ప్రాథమిక విధిగా శాస్త్రీయ స్వభావాన్ని పొందు పరచడంలో ముఖ్యమైన పాత్ర పోషించారు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మాలిక్యులర్ బయాలజిస్ట్ గా ఆయన అందించిన సేవలకు గాను 1986లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారంతో సత్కరించింది. భార్గవ 100 కి పైగా జాతీయ మరియు అంతర్జాతీయ గౌరవాలు, పురస్కారాలను అందుకున్నారు. భార్గవ వేలాది ఉపన్యాసాలు ఇచ్చారు. 550 కి పైగా ప్రముఖ వ్యాసాలు, ఆరు పుస్తకాలు రాశారు. 125 కి పైగా శాస్త్రీయ పత్రాలను ప్రచురించారు.

హైదరాబాదు లోని ఉప్పల్‌లోని ఐదు అంతస్తుల నివాసంలో ఒక అంతస్తును పరిశోధన శాలకు, మరో అంతస్తును లైబ్రరీకి కేటాయించారు. ఇటీవల వరకూ ఆయన అనేక ఫార్మా కంపెనీలకు సలహాదారుగా పని చేశారు. ఆయన సంభవన ట్రస్ట్, భోపాల్, మరియు ప్రాథమిక పరిశోధన, విద్య మరియు అభివృద్ధి సంఘం (ఃఖీఇంఆ), న్యూఢిల్లీలో 2005 మరియు 2007 మధ్య నేషనల్ నాలెడ్జ్ కమిషన్ వైస్ ఛైర్మన్‌గా పనిచేశారు. బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం ఏర్పడ్డాక దేశ వ్యాప్తంగా అసహనం, దళితులపై దాడులు పెరిగి పోతున్నాయని నిరసన వ్యక్తం చేస్తూ.. 2016లో పద్మభూషణ్ అవార్డును వెనక్కి ఇస్తున్నట్టు ప్రకటించారు. భారత ప్రభుత్వం విశ్వ విద్యాలయాలలో అకడమిక్ కోర్సులను ప్రవేశపెట్టాలని మరియు జ్యోతిషశాస్త్రంలో సైన్స్ డిగ్రీలను అందించాలని నిర్ణయించుకుంది.

దీనిని వ్యతిరేకిస్తూ ఒక రిట్ పిటిషన్ దాఖలు చేశారు. వ్రాతపూర్వక పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తోసిపుచ్చింది. జస్టిస్ సిన్హా ఈ మెరిట్‌లెస్ పిటిషన్‌ను కోర్టుకు తీసుకు వచ్చినందుకు ఎలాంటి శిక్షా ఖర్చులు విధించలేదు. భార్గవ కూడా సుప్రీం కోర్టులో సంబంధిత మంత్రిత్వ శాఖను ప్రజా ప్రయోజన వ్యాజ్యం ద్వారా సవాలు చేశారు. దీనిని భారత అత్యున్నత న్యాయస్థానం కూడా తోసిపుచ్చింది. పదవులు చేపట్టడానికి ఎప్పుడూ భయపడని, అధికారానికి ఎప్పుడూ తలవంచని, నచ్చని విషయాలను వ్యతిరేకించే వ్యక్తిత్వం ఉన్న పుష్ప మిత్ర భార్గవ ఆగస్టు 1, 2017 న హైదరాబాదులో మరణించారు.

# తల్లిపాలకు ప్రత్యామ్నాయం వుందా?




పిల్లలకు తల్లిపాలు అత్యంత శ్రేష్ఠమనీ, చంటి పిల్లలకు చనుబాలిస్తేనే తల్లికి జన్మ ధన్యమైనట్లనీ, పాలిచ్చేతల్లి ఉంటే చంటిపిల్లలకు ఇంక ప్రపంచంలో ఏమీ అవసరం లేదనీ ఒకనాడు భావించే వారు. పిల్లల్ని కనడం, పాలివ్వడం ఒక వరంగా, మాతృత్వానికి పరాకాష్టగా భావించేవారు ఆనాడు. తల్లిపాల ద్వారా ప్రపంచం లోని క్షీరదాలు తమ పిల్లలను తమ పాలతోనే పెంచుతున్నప్పటికీ, ప్రకృతి సహజంగా ప్రసాదించిన తల్లి పాలను ఉపయోగించుకోక పోవడం మానవజాతి పరిణామంలో ఒక చిత్రాతి చిత్రమైన పరిస్థితి. నేడు వివిధ కారణాల వల్ల తల్లిపాలకు ప్రత్యమ్నాయం అనుసరించడం అత్యంత బాధాకరం.

తల్లిపాలను భారత దేశంలో కేవలం 37 శాతం మంది పిల్లలే ఆరునెలల వరకు తాగుతున్నారు. అంటే పిల్లలకు ఎంత తక్కువ పాళ్ళల్లో తల్లి పాలు అందిస్తున్నారో అర్థం అవుతోంది. కారణం తల్లిపాల గొప్పతనం తెలియక పోవడం కావచ్చు, కొంతమంది వక్షోజాలు అందం తగ్గుతుందనో, లేదా ఇచ్చే వెసులుబాటు లేకపోవడమో కానీ చాలామంది శిశువులకి తల్లిపాల రుచి అందడం లేదు. నిజానికి చనుబాలు పిల్లలకు ప్రత్యేక ఔషధంగా పనిచేస్తాయి. తల్లిపాలను సరిగ్గా పిల్లలకు ఇవ్వగలిగితే ఏటా 8.23 లక్షల మంది పిల్లలను ఐదేళ్ల లోపు మరణించకుండా కాపాడు కోవచ్చు. పిల్లలకు చనుబాలు ఇవ్వక పోవడం వల్ల, రొమ్ము కేన్సర్లతో మరణిస్తున్న మహిళల సంఖ్య 20 వేల వరకు ఉంది అంటే ఈ సమస్య ఎంత ఎక్కువగా ఉందో అర్థం చేసుకోవచ్చు. తల్లి పాల విశిష్టతను తెలిపే రీతిలో ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగష్టు నెల మొదటి వారం రోజులు తల్లిపాల వారోత్సవాలుగా వాబా (వరల్డ్ అలైన్స్ ఫర్ బ్రెస్ట్ ఫీడింగ్ ఎక్షన్ ) సంస్థ పర్యవేక్షణలో డబ్ల్యు. హెచ్.ఓ, యునిసెఫ్, బి.పి.ఎన్.ఐ వంటి అంతర్జాతీయ, జాతీయ సంస్థల అనుబంధంగా జరుపు తున్నారు.

ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. పుట్టిన పసి పిల్లలకు శక్తితో పాటు, శారీరక అనారోగ్య సమస్యలు, మానసిక పరమైన సమస్యలను తల్లి పాలు దరిచేర నియ్యవు. పిల్లలకు తల్లిపాలు ఇవ్వకుంటే భవిష్యత్తులో పలు విధాలైన ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. శిశువుకు తల్లిపాలను మించిన ఆహారం లేదు. ప్రోటీన్లు, విటమిన్లతో కూడిన తల్లిపాలను తాగించినప్పుడే బిడ్డ ఆరోగ్యంగా పెరగ గలుగుతుంది. తల్లి పాలలో కార్బోహైడ్రేట్స్ 7.1%, ఫాట్స్ 4.5%, ప్రోటీన్స్ 0.9%, మినరల్స్ 0.2%, డైజెస్టివ్ ఎంజైమ్స్, హార్మోన్లు, విటమిన్లు, యాంటీ బాడీలు, లింఫోసైట్లు ఉంటాయి. అందుకే తల్లిపాలను తప్పని సరిగా తాగించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేస్తోంది. కన్న బిడ్డకు తల్లిపాలు పట్టించడం చాలా అవసరం. తల్లి పాలు తాగడం వల్ల పుట్టిన బిడ్డ రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కనుక బిడ్డకు కనీసం ఆరు నెలలు నిండే వరకైనా తల్లి పాలు తప్పనిసరిగా ఇవ్వాలని వైద్యులు సూచిస్తుంటారు. మార్గదర్శకాల ప్రకారం 6 నెలల తర్వాత చనుబాలు మరిచి పోయేలా చేసి మరో ప్రత్నామ్నాయ ఆహారం ఇవ్వడం ప్రారంభించాలి. బిడ్డకు అవసరమైన పోషకాలు తల్లిపాల ద్వారా లభించాక, ఇతర ఆహారాల ద్వారా పిల్లలకు పోషకాలను అందించాలి. తల్లి బిడ్డకు తన చను పాలు ఇవ్వడం వలన బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుంది. అంతేకాకుండా తల్లికి కూడా మేలు జరుగుతుంది. తల్లిపాలు పట్టించడం వల్ల శిశుకు ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ, డయేరియా, వాంతుల సమస్య నుంచి రక్షణ లభిస్తుంది. పిల్లలు పెద్దయ్యాక ఊబకాయం, మరికొన్ని ఇతర అనారోగ్య సమస్యల ముప్పు తగ్గుతుంది. తల్లికి రొమ్ము క్యాన్సర్, అండాశయ క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది.

ప్రసవమయిన మొదటి రోజు నుండీ నాలుగు రోజుల వరకూ రొమ్ముల నుండీ చిక్కటి పసుపు పచ్చటి ద్రవం స్రవిస్తుంది. దీనిని కొలోస్ట్రమ్ లేదా "ముర్రుపాలు" అంటారు. ఆ తర్వాతే తెల్లటి పాలు వస్తాయి. ఈ ముర్రుపాలు శిశువులకు చాలా ముఖ్యం. మొదటి ఆరు నెలలు శిశువుకు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ద్వారా బిడ్డకు జీర్ణకోశ సంబంధిత సమస్యలు ఉండవు. జీర్ణకోశ వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. చాలా తేలికగా అరుగుదల జరుగుతుంది. బిడ్డకు మలబద్దక సమస్య ఉండదు. తల్లిపాల వలన ఆస్తమా, చెవి సంబందించిన వ్యాధులు రాకుండా కాపాడుతుంది. తల్లిపాల వలన... స్థూలకాయం ఉండదని శాస్త్రవేత్తల పరిశోధన వలన తేలింది. తల్లిపాలు... పిల్లల దశలో లుకేమియా వ్యాధి రాకుండా, అధిక రక్తపోటు, మధుమేహ వ్యాధి పెద్ద వయస్సులో రాకుండా కాపాడుతుంది. తల్లిపాలు – పిల్లల తెలివి తేటలను పెంచుతుంది. తల్లి పాలలో చాలా ఫాటీ ఆసిడ్స్ ఉన్నందున, ఇవి పిల్లలలో మెదడు పెరుగుదలకు ఉపయోగ పడుతుంది.

# వరల్డ్ వైడ్ వెబ్‌తో ప్రపంచమే కుగ్రామం!

ప్రపంచ మానవాళి అంతర్జాలంతో అనుసంధానం అయ్యింది. 1989లో కంప్యూటర్ శాస్త్రవేత్త టిమ్ బెర్నర్స్–లీ విప్లవాత్మకమైన "వరల్డ్ వైడ్ వెబ్ (డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ)"ను ప్రతిపాదించడం, ఆగష్టు 1991లో ప్రజలకు అందుబాటులోకి రావడం, 1993 నుంచి ఉచితంగా యాక్సెస్ చేయవచ్చని వెల్లడించడం ఓ అద్భుత అంశం. డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ రాకతో ప్రపంచం మన చేతి వేళ్ల దరికి చేరింది. అపారమైన జ్ఞానం మన ముంగిట నిలిచింది.

కేవలం ఒక్క క్లిక్‌తో కావలసిన సమాచారం మన కళ్ల ముందు ప్రత్యక్షం అవుతున్నది. మానవాళిని అనుసంధానించే ఇంటర్నెట్, డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ పోషిస్తున్న పాత్ర అనన్యసామాన్యం. సోషల్ మీడియా వేదికలు, సమాచార సేకరణ, నైపుణ్య వికాసం, వినోద పరిశ్రమ, ఈ–వ్యాపారాలు, హైపర్ టెక్ట్స్, గ్రాఫిక్స్, ఆడియో వీడియో, మల్టీ మీడియా, ఆన్‌లైన్ అద్భుతాలు లాంటి ప్రయోజనాలు సుసాధ్యం కావడానికి డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ పాత్ర అద్వితీయం. ఈ అత్యాధునిక ఆవిష్కరణను ప్రచారం చేయడానికి, వెబ్ ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి ఏటా 01 ఆగష్టున అధికారికంగా "ప్రపంచ వరల్డ్ వైడ్ వెబ్ దినోత్సవం" లేదా "ప్రపంచ వెబ్ దినోత్సవం" పాటించడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ వెబ్ దినోత్సవం–2026 ఇతివృత్తంగా "ఎనర్జీ–అవేర్ వెబ్ అండ్ ఏఐ సిస్టమ్స్ ఫర్ సస్టేనబులిటీ" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ ఆవిష్కరణతో ప్రపంచ మానవాళికి సమాచార వితరణ, వాణిజ్యం, జ్ఞాన సమపార్జన లాంటివి చాలా తేలిక అయిపోయాయి. 1991 – 2004 మధ్య వెబ్ 1.0 వర్షన్ ఉండడం, నేడు వెబ్ 2.0 వర్షన్ వాడుకలో ఉన్నది. ఆధునిక మానవుడు వెబ్, అంతర్జాల వలయంలో మునిగి తేలుతున్నాడు. స్మార్ట్‌ఫోన్ రాకతో అతి సామాన్యుల ముంగిట్లో కూడా ఇంటర్నెట్ ప్రవేశించింది. మితిమీరిన వాడకంతో ఇంటర్నెట్ దురలవాటు బారిన కూడా యువత, పిల్లలు పడడం చూస్తున్నాం. అంతర్జాల రాకతో విశ్వ విజ్ఞానం మన అరచేతిలో ఇమిడి పోయింది. అంతర్జాలంతో అసంఖ్యాక ప్రయోజనాలు ఉన్నప్పటికీ దాని పట్ల జాగ్రత్తగా ఉండని యెడల పలు ప్రమాదకర నష్టాలు కూడా మన అనుభవంలోకి వస్తున్నాయి. అంతర్జాలాన్ని వినియోగిస్తున్న నెటిజెన్లు పలు సందర్భాల్లో ప్రతికూల అనుభవాలు, సైబర్ బుల్లీయింగ్, తిట్ల దండకాలు, అక్రమ వినియోగాలు, అసభ్యకర అవమానకర మాటలను వినవలసి వస్తున్న వేళ సురక్షిత ఇంటర్నెట్ పట్ల అవగాహన కల్పించాల్సిన అగత్యం ఏర్పడింది.

అంతర్జాలం వాడడం తప్పనిసరి అవుతున్న దాని పట్ల కనీస పరిజ్ఞానం, తగు జాగ్రత్తలు తీసుకోవడం కనీస అవసరం అవుతున్న వేళ ఇంటర్నెట్‌ను సురక్షితంగా వినియోగించుకునే మార్గాలను అవగాహన పరచడానికి 2004 నుంచి ప్రతి ఏట 10 ఫిబ్రవరిన ప్రపంచ దేశాలు "సురక్షిత అంతర్జాల దినం" లేదా "సేఫర్ ఇంటర్నెట్ డే" కూడా పాటించడం ఆనవాయితీగా మారింది. నేటి సమాజంలో విద్యాలయాలు, కుటుంబాలు, బంధు మిత్రులు, సహచర వర్గాలు, పౌర సమాజాల్లో సురక్షితంగా అంతర్జాలాన్ని ఎలా వినియోగించాలో ప్రజలకు, విద్యార్థులకు తెలుపవలసిన అవసరం వచ్చింది. ఆన్‌లైన్‌లో గౌరవంగా మాట్లాడడం, సత్ప్రవర్తనతో వినియోగించడం, సహానుభూతి ప్రదర్శించడం, హానికరమైన చర్యలకు దూరంగా ఉండడం లాంటివి మనం ఆచరణలో పెట్టాలి.

సురక్షిత అంతర్జాల దినం–2026 ఇతివృత్తంగా "అందరు కలిసి సురక్షిత అంతర్జాలాన్ని నిర్మించుకుందాం" అనబడే అంశాన్ని తఈసుకున్నారు. డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ, అంతర్జాల విచక్షణారహిత వాడకంతో అనేక ప్రమాదకర పరిస్థితులు ఎదురు అవుతున్నాయి. వెబ్, ఇంటర్నెట్ ప్రధాన దుర్వినియోగాల్లో సైబర్ బుల్లీయింగ్, ఆన్‌లైన్ ఆర్థిక మోసాలు, ఫిషింగ్ స్కామ్, డాటా బ్రీచింగ్, అనధికారిక చొరబాట్లు, మాల్‌వేర్, ఆన్‌లైన్ గేమింగ్, వ్యక్తిగత సమాచార దుర్వినియోగం, ఆన్‌లైన్ ప్రిడేటర్స్, సెక్స్టింగ్, రాన్‌సమ్‌వేర్, సైబర్ క్రైమ్స్, ఆన్‌లైన్ బెట్టింగ్ మోసాలు, ఆన్‌లైన్ అప్పుల వేధింపులు, డిజిటల్ అరెస్టులు, వ్యక్తిగత సమాచారాన్ని దోచేసి వేధించడం లాంటి పలు అంశాల పట్ల తగు జాగ్రత్తగా ఉండడం అనివార్యం అయ్యింది. వీటి పట్ల అవగాహన లేని యెడల పలు చిక్కులను ఎదుర్కోవలసి వస్తుందని తెలుసుకోవాలి.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో పాల్గొన్న ఇంటెగ్రెల్ ఫౌండేషన్ స్కూల్ విద్యార్థులు..ప్రిన్సిపాల్ సుమయ్య నజ్నీన్ వెల్లడి



**హనుమకొండ సెప్టెంబర్ 04 (డీకే చాటింపు,)**గ్రేటర్ వరంగల్ 5 వ డివిజన్ పరిధిలోని కొత్తూరు నుంచిహనుమకొండ డబ్బాలు వెళ్లే దారి బ్రిడ్జి సమీపంలో గల ఇంటెగ్రల్ ఫౌండేషన్ స్కూల్లోశ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలనుఅత్యంత భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు ఇంటెగ్రల్ ఫౌండేషన్ స్కూల్ ప్రిన్సిపాల్ సుమయ్య నజ్నీన్ మీడియాకు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ మరియు గోపికల వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయన్నారు. శ్రీకృష్ణుని జీవిత విశేషాలు,ఆయన బోధనలు భారతీయ సంస్కృతి,సాంప్రదాయా ల విశిష్టత,గొప్పతనాన్ని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణలో ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థుల నృత్యాలు, భక్తి గీతాలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకుమరింత శోభను తీసుకువచ్చారన్నారు. ఇటువంటి పండుగల ద్వారా విద్యార్థుల్లో సోదర భావం,ఇచ్చిపుచ్చుకునే భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపట్ల గౌరవ భావం పెంపొందుతుందని ప్రిన్సిపాల్ సుమయ్య నజ్నీన్ పేర్కొంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాద్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేత్ర పర్వంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




**జనగామ సెప్టెంబర్ 4 డీకే చాటింపు** జిల్లా ప్రతినిధిజిల్లా కేంద్రమైన జనగామ పట్టణంలోని శ్రీమద్భగవద్గీత ఆశ్రమం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నేత్ర పర్వంగా నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జన్మాష్టమి వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలలకు చెందిన వందలాది మంది చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో పాల్గొని ఆకట్టుకున్నారు. చిన్నారులు పద్యాలు, భక్తిగీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి భక్తులను అలరించారు. విద్యార్థులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

**భక్తిశ్రద్ధలతో విశేష పూజలు**

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉదయం సుప్రభాత సేవతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం స్వామివారికి పంచామృత అభిషేకం, విశేష పూజలు, అర్చనలు నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. రోజంతా ఆశ్రమంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగాయి. సాయంత్రం భక్తుల ఉత్సాహం మధ్య ఉట్టి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం పావళింపు సేవతో జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ముగిశాయి. ఈ కార్యక్రమంలో శ్రీమద్భగవద్గీత ఆశ్రమం అధ్యక్షులు కొడిపాక ప్రభాకర్, కొడిపాక బాలరాజు, తాళ్లపల్లి నాగరాజు, గునిగంటి రామకృష్ణ, 6వ వార్డు కౌన్సిలర్ బుక్కా బాలభరద్వాజ్, లగిశెట్టి కిషోర్, కాసం నవీన్, కన్నా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వందలాది మంది భక్తులు శ్రీకృష్ణుడిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు.

# నిజామాబాద్ నగరంలో గోకుల అష్టమి పూజలు సంబరాలు గోపికల నృత్యాలు





**నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 4 (డి కె చాటింపు):**నిజామాబాద్ నగరంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు పైడి కన్వెన్షన్ సెంటర్లో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాలలో శ్రీకృష్ణ లీలలు గోపికల హవ భావాలతో నాట్యాలతో వేడుకలను కన్నుల పండుగ గా జరిపారు. శ్రీకృష్ణుడు నేర్పిన భగవద్గీత పటనం, జపము, ఆచరించడం ద్వారా ధర్మరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఇస్కాన్ కంటేశ్వర్ లోని ముబారక్ నగర్ బ్రాంచ్ అధ్యక్షుడు రామానందరాయ గౌర్ దాసు కోరారు. హరే కృష్ణ మంత్రాన్ని జపించడం ద్వారా శ్రీకృష్ణుడితో మనల్ని అనుసంధానం చేస్తుందని అన్నారు. శ్రీల ప్రభుపాద 1965లో అమెరికాకు వెళ్లి శ్రీకృష్ణ ఇంటర్నేషనల్ సంస్థని ఏర్పాటు చేసి ప్రపంచానికి హరే కృష్ణ మంత్ర జపాన్ని పరిచయం చేశారు 87 భాషలలో పుస్తక ప్రచురణ చేసి అనేక దేశాలలో ఇస్కాన్ కేంద్రాలను స్థాపించి సేవలందించాలని ఈ సందర్భంగా కొన్ని ఆడారు. ఆయన ఆదర్శంగా లక్షలాదిమంది ఇస్కాన్ భక్తులుగా మారి ప్రపంచానికి భక్తి భావాన్ని చాటి చెబుతున్నారు. శ్రీ కృష్ణాష్టమి వేడుకలు కన్నుల పండుగ జరుగుతున్న దృష్ట్యా ఇస్కాన్ వారికి ఐడి కన్వెన్షన్ హాల్ ఉచితంగా ఇచ్చినట్లు యజమాని పైడి రాజిరెడ్డి తెలిపారు. ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన ఉండాలని ఈ సందర్భంగా అన్నారు.

# నారాయణపేటలో కృష్ణాష్టమి సంబరాలు

**-గోపిక,చిన్ని కృష్ణుడు, యశోద వేషధారణలతో అలరించిన చిన్నారులు...**

**-నారాయణపేటలో చిన్నారుల సందడి...**

**-చిన్నారుల వేషధారణతో మురిసిపోయిన తల్లిదండ్రులు...**

నారాయణపేట,(డీకే చాటింపు): శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకొని శుక్రవారం నారాయణపేట పట్టణంలోని పలు నివాసాల్లో చిన్నారులు పలు వేషధారణలో సందడి చేశారు. చిన్న పిల్లల సందడి అంతా ఇంత కాదు..!ఇంట్లో చిన్న పిల్లలు ఉన్న వాళ్లు తమ బిడ్డలను కన్నయ్యలా అలంకరించి మురిసిపోయారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ సందర్భంగా కానవచ్చిన ఈ దృశ్యాలు అలరించాయి. కృష్ణుడి వేషధారణలో చిన్నారి బాల బాలికలు సంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా జన్మాష్టమి వేడుకలను జరుపుకున్నారు.



తల్లిదండ్రులు తమ పిల్లలకు కృష్ణుడు,గోపికలు ,యశోద వంటి వేషధారణలతో కృష్ణాష్టమి సంబరాలను ఎంత ఉత్సాహంతో జరుపుకున్నారు. మగ పిల్లలకు కృష్ణుడి వేషం,ఆడ పిల్లలను గోపికలా తయారు చేసి తల్లిదండ్రులు మురిసిపోయారు. నారాయణపేట జిల్లా ఎస్పీ పిఆర్ఓ సి.వెంకటరాములు వరలక్ష్మి దంపతుల కుమారుడు సిద్ధార్థ్ చిన్ని కృష్ణుడు,కూతురు ప్రహర్షితరాధా వేషధారణలో కనువిందు చేశారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని సాయి విజయ్ నగర్ కాలనీలో ఈ దృశ్యాలు కానవచ్చాయి. అలాగే పలువురి నివాసాల్లో చిన్నారులు వివిధ వేషధారణలో ఆకట్టుకున్నారు

# కాంగ్రెస్ పాలనలో వెయ్యి రోజుల్లో వేయు అబద్ధాలు...



**- బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు...**

**బెల్లంపల్లి (డీకే చాటింపు )**కాంగ్రెస్ పాలన మొత్తం అవినీతి మయం అని, వెయ్యి రోజుల్లో వేయు అబద్ధాలు చెప్తున్నారని బీ ఆర్ ఎస్ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి లోని 13వ వార్డులో నిర్వహించిన బీఆర్ఎస్ పోరుబాటలో భాగంగా వంట వార్పు కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన అంతా భూ కబ్జాలు, సెటిల్ మెంట్ లు నడుస్తున్నాయని అన్నారు. పాలన అంతా కమిషన్ ల చుట్టూ తిరుగుతుందని విమర్శించారు. సంక్షేమ పథకాలు ఏ ఒక్కరికి అందడం లేదని, కెసిఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు ఒక్కొక్కటి మాయం అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు,ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# కోటగిరిలో ఘనంగా అఖండ హరినామ సప్త





**నిజామాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 4 (డీకే చాటింపు):**బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలోని చావడి గల్లీలో గల పెద్ద హనుమాన్ మందిర్ లో వారం రోజులపాటు హరినామ సప్త ఘనంగా ప్రారంభించారు. ఇట్టి సప్త కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు విచ్చేసి హరినామ కీర్తనలలో పాల్గొంటున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు జరిగే ఈ సప్తహ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు అల్పాహారము, భోజనము ,గురుదక్షిణ విరాళాలుగా ఇస్తున్నారు. ప్రతిరోజు ఒక ప్రముఖ వార్కారి మరియు మహారాజులను ఆహ్వానించి వారి తో హరినామ కీర్తనలు భజనలు చేయిస్తూ పరవశిస్తున్నారు. ఇట్టి సప్త కార్యక్రమం విటల్ గురూజీ బైంసా ప్రారంభించారు. సప్త కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు , బర్ల గంగాధర్ సారు, బర్ల సాయిలు, బుగ్గరాజు ,చిత్తరి పెద్ద సాయిలు, గాండ్ల సత్యనారాయణ, గాండ్ల శ్రీనివాస్, బీర్కూరు శ్యామ్, పాకాల సాయిలు మరియు ఇతర కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,మాజీ సర్పంచ్ లక్ష్మణ్, సింగల్ విండో చైర్మన్ కూచి సిద్దు ,గ్రామ సర్పంచ్ బర్ల మధు, పంది ముక్కుల సాయిలు గురుస్వామి సహకారంతో సప్త వైభవంగా కొనసాగుతుంది.

# గడ్డిఅన్నారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళల పోరు బాట

**ఎల్బీనగర్, సెప్టెంబర్ 4 (డికే చాటింపు)** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌరవ శ్రీ కేటీఆర్ దిశానిర్దేశం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన లో వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆదేశం మేరకు ఈ రోజు గడ్డిఅన్నారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళల పోరు బాట కార్యక్రమంలో భాగంగా మోర్ సూపర్ మార్కెట్ నుండి పి ఎన్ టి కాలనీ చౌరస్తా బాబాసాహెబ్ అంబేత్కర్ గారి విగ్రహం వరకు పాదయాత్ర చేసి నిరసన వ్యక్తం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,సీనియర్ నాయకులు బీచినేపల్లి వెంకటేశ్వర్ రావు,మాజీ కౌన్సిలర్ రమేష్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు జక్కల శ్రీశైలం యాదవ్, రవిచారి,రమణారెడ్డి,ప్రదీప్ గౌడ్,తి రుపతి, కృష్ణ,సాయినాథ్,




నాగిరెడ్డి,సుధీర్,మల్లేష్,రాము,ఉదయ్,శైలజ,వి జయలక్ష్మి,ఎ రమేశ్వరి ,అరుణ,వాణి,లక్ష్మి,వరలక్ష్మి,హసీనా,నాగమణి,పద్మ,ఉమ,తదితరులు పాల్గొన్నారు.

# రేవంత లెక్కలోకి బనకచర్ల ప్రాజెక్ట్ రిజెక్ట్..

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన పోలవరం?బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర పర్యావరణ శాఖకు చెందిన నిపుణుల అప్రైజల్ కమిటీ వెనక్కి పంపడంతో తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ వేడి ఒక్కసారిగా రాజుకుంది. ఈ పరిణామాన్ని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తమ నేత రేవంత్ రెడ్డి సాధించిన దౌత్యపరమైన విజయంగా ప్రచారం చేస్తుండగా, ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం ప్రాథమిక దశలోనే విఫలమైందంటూ ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. అయితే, ఈ రాజకీయ క్రెడిట్ వార్, ప్రతివిమర్శలకు ఆవల సాంకేతిక, చట్టపరమైన కోణాలను క్షుణ్ణంగా పరిశీలిస్తే, ఇది ఒకరికి లభించిన విజయమో లేదా మరొకరికి ఎదురైన ఓటమో కాదని.. నదీ జలాల చట్టాలకు అనుగుణంగా జరిగిన ఒక సహజ సిద్ధమైన పరిణామమని స్పష్టమవుతోంది. పర్యావరణ అనుమతుల ప్రక్రియను పరిశీలిస్తే, ఏ భారీ నదీ అనుసంధాన ప్రాజెక్టుకైనా ఒక స్పష్టమైన చట్టబద్ధమైన కార్యాచరణ ఉంటుంది. కేంద్ర జల సంఘం ద్వారా శాస్త్రీయంగా నీటి లభ్యత ధృవీకరణ పొందకుండానే పర్యావరణ అనుమతుల కోసం వెళ్లడం సాంకేతికంగా సరికాదు. చట్టబద్ధమైన ప్రాథమిక అనుమతులు లేకుండా ముందుకెళితే, భవిష్యత్తులో గ్రీన్ ట్రిబ్యునల్ లేదా సుప్రీంకోర్టు పరిధిలో పిటిషన్లు దాఖలై ప్రాజెక్టుపై శాశ్వత స్టే వచ్చే ప్రమాదం ఉంది. కాబట్టి కేంద్రం ఈ ప్రతిపాదనలను తిరస్కరించి వెనక్కి పంపడం అనేది ప్రాజెక్టుకు ముందు చట్టపరమైన చిక్కులు ఎదురుకాకుండా నిరోధించే ఒక ముందస్తు చర్యగా పరిగణించవచ్చు. గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్ నిబంధనలు , అంతర్రాష్ట్ర ఒప్పందాల ప్రకారం ఎగువ , దిగువన ఉన్న ప్రతి ఒక్క రాష్ట్ర ప్రయోజనాలను రక్షించాల్సిన రాజ్యాంగ బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. ఏపీ రూపొందించిన ప్రస్తుత ప్రాజెక్టు డిజైన్ ద్వారా తెలంగాణతో పాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు కూడా ముంపు ముప్పు, నీటి కేటాయింపులపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. గోదావరి బేసిన్ నుంచి సముద్రంలోకి వెళ్లే మిగులు, వరద నీటి పరిమాణాన్ని శాస్త్రీయంగా లెక్కించి, వాటాలపై స్పష్టత ఇచ్చే వరకు సీడబ్ల్యూసీ లేదా ఈఏసీ అనుమతులు మంజూరు చేయడం అంతర్రాష్ట్ర జల వివాదాల చట్టాలకు విరుద్ధమవుతుంది. రాజకీయంగా ఇది కూటమి ప్రభుత్వానికి బ్రేక్ పడటంలా అనిపించినప్పటికీ, సుదీర్ఘ కాలంలో ఈ ప్రాజెక్టుకు లభించే



లీగల్ సెక్యూరిటీగా దీన్ని చూడవచ్చు. క్షేత్రస్థాయి ముంపు వివరాలు , నీటి కేటాయింపులపై పక్కా నివేదికలు లేకుండా ముందుకెళ్లడం వల్ల చట్టపరమైన పునాది బలహీనపడేది. పొరుగు రాష్ట్రాలతో సమగ్ర సంప్రదింపులు జరిపి, అంతర్రాష్ట్ర వివాదాలను పరిష్కరించుకున్న తర్వాతే సీడబ్ల్యూసీ నీటి లభ్యత ధృవీకరణ పత్రంతో మళ్లీ పర్యావరణ అనుమతులకు రావాలని కేంద్రం సూచించడం ద్వారా ప్రాజెక్టుకు ఒక స్పష్టమైన రోడ్ మ్యాప్ లభించింది. రాయలసీమ దాహార్తిని తీర్చేలా గోదావరి నుంచి 200 టీఎంసీల వరద నీటిని తరలించి, దాదాపు 80 లక్షల మందికి తాగునీరు, 3 లక్షల హెక్టార్లకు సాగునీరు అందించడం ఏపీకి అత్యంత ప్రాధాన్యమైన అంశం. ఇటువంటి మెగా ప్రాజెక్టు రూపుదిద్దుకోవాలంటే తొందరపాటు నిర్ణయాలు, పొలిటికల్ అజెండాల కంటే చట్టబద్ధమైన అడుగులే శ్రీరామరక్ష. సాంకేతిక లోపాలను సరిదిద్ది, అంతర్రాష్ట్ర సంప్రదింపులు పూర్తి చేసి చట్టబద్ధంగా ముందుకెళ్తేనే ఈ ప్రాజెక్టుకు శాశ్వత మనుగడ సాధ్యమవుతుంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని పొలిటికల్ విక్టరీగా చూపుతున్నప్పటికీ, ఏపీ ప్రభుత్వం ఎదుర్కొన్నది సాంకేతిక ప్రతిబంధకాన్ని మాత్రమే గానీ ప్రాజెక్టు, రద్దును కాదు. కేంద్రం ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా సీడబ్ల్యూసీ నివేదికను సిద్ధం చేసుకుని, పొరుగు రాష్ట్రాల అభ్యంతరాలను నివృత్తి చేస్తూ ముందుకు సాగితేనే పోలవరం?బనకచర్ల అనుసంధానం సుసాధ్యమవుతుంది. రాజకీయ విమర్శలను పక్కనపెట్టి, నిబంధనల ప్రకారం లీగల్ బ్యాకప్‌తో ఏపీ ప్రభుత్వం ముందడుగు వేయడమే ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు భవిష్యత్తుకు అత్యంత సురక్షితమైన మార్గం.

# ఒంటరిగా బరిలోకి జనసేన




**హైదరాబాద్, :** తెలంగాణలో జనసేనతో పొత్తు లేదని బిజెపి సంకేతాలు ఇచ్చింది. ఢిల్లీ వేదికగా తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో ప్రత్యేక భేటీ జరిగింది. అయితే అక్కడే జనసేనతో పొత్తుపై చర్చ జరిగింది. అయితే జనసేనతో పొత్తు అనేది ఏపీకి మాత్రమే పరిమితం అని.. తెలంగాణలో లేదని క్లారిటీ ఇచ్చింది బిజెపి. : తెలంగాణలో జనసేనతో పొత్తు లేదని బిజెపి సంకేతాలు ఇచ్చింది. ఢిల్లీ వేదికగా తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో ప్రత్యేక భేటీ జరిగింది. అయితే అక్కడే జనసేనతో పొత్తుపై చర్చ జరిగింది. అయితే జనసేనతో పొత్తు అనేది ఏపీకి మాత్రమే పరిమితం అని.. తెలంగాణలో లేదని క్లారిటీ ఇచ్చింది బిజెపి. దీంతో సొంతంగానే పోటీకి సిద్ధమవుతోంది జనసేన తెలంగాణలో. త్వరలో జరిగే గ్రేటర్ ఎన్నికలతో పాటు ప్రభావం చూపించగలిగిన జిల్లాల్లో ప్రాదేశిక ఎన్నికల్లో సైతం పోటీ చేయాలని చూస్తోంది జనసేన. అయితే ఉన్నట్టుండి బిజెపి జనసేన విషయంలో ఆ ఆలోచన చేయడానికి కారణం ఏంటనే ప్రశ్న వినిపిస్తోంది. భారత రాష్ట్ర సమితి తో బిజెపి పొత్తు ఉంటుందన్న పరిణామ క్రమంలోనే జనసేన ను దూరం పెట్టినట్లు తెలుస్తోంది. అయితే జనసేన మాత్రం ఒంటరి పోరాటానికి అన్ని ఏర్పాట్లు మొదలుపెట్టినట్లు సమాచారం. వాస్తవానికి ఏపీ మాదిరిగా తెలంగాణలో రాజకీయాలు ఉండవు. బిజెపి ఆది నుంచి స్వంతంగా ఎదిగేందుకు ప్రయత్నాలు చేస్తూ వస్తోంది. కానీ ఆశించిన స్థాయిలో ఆ ప్రయత్నాలు ఏవి ఫలించడం లేదు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో మాత్రం గట్టి ప్రభావం చూపింది. అధికార కాంగ్రెస్ పార్టీతో సమానంగా ఎనిమిది పార్లమెంట్ స్థానాలను తెచ్చుకుంది. అయితే బిజెపి అంతలా ప్రభావం చూపడానికి కారణం భారత రాష్ట్ర సమితి బలహీనం కావడమే. అయితే ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో బిజెపి బలపడలేదు. ఆ బలాన్ని భర్తీ చేయాలంటే భారత రాష్ట్ర సమితితో పొత్తు బిజెపికి అవసరం. అదే సమయంలో పూర్వవైభవం దిశగా అడుగులు వేయాలంటే ఓట్లతో పాటు సీట్లు పెంచుకోవడం భారత రాష్ట్ర సమితికి అవసరం. అందుకే ఆ రెండు పార్టీలు ఇప్పుడు పరస్పరం ఒక అవగాహనకు వచ్చినట్లు తెలుస్తోంది. జనసేన ను బిజెపి దూరం పెట్టడానికి అదే ప్రధాన కారణం అని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణలో మొన్న ఆ మధ్యన జరిగిన పరిణామాలు తెలియనివి కావు. పవన్ కళ్యాణ్ ను తెలంగాణ నుంచి కొంతమంది వ్యతిరేకించడం ప్రారంభించారు. దీంతో తెలంగాణలో కార్యకలాపాలు మొదలు పెట్టింది జనసేన. హైదరాబాదులో రాష్ట్ర కార్యాలయాన్ని కూడా ప్రారంభించారు. అయితే బిజెపితో పొత్తు ఉంటుందన్న తరుణంలోనే ఇలా చేస్తున్నారని అంతా భావించారు. కానీ భారతీయ జనతా పార్టీ ఆలోచన మరోలా ఉంది. అందుకే జనసేనతో పొత్తు విషయంలో క్లారిటీ ఇచ్చింది. కానీ ఏపీ అనుభవాల నేపథ్యంలో ఒంటరిగా ముందు పోటీ చేసి.. ఓట్ల శాతాన్ని పెంచుకుంటే ఇతర పార్టీలు పొత్తుకు ముందుకు వస్తాయని.. అందుకే ఒంటరిగా ముందుకు వెళ్దామని జనసేన వర్గాలు ఒక నిర్ణయానికి వచ్చాయి. సెటిలర్స్ అధికంగా ఉన్న ప్రాంతాలతో పాటు అభిమానులు ఉన్నచోట పార్టీని మరింత బలోపేతం చేయాలని జనసేన భావిస్తోంది. అందుకు అనుగుణంగా అడుగులు వేస్తోంది.

# ఇక బెజవాడలో మెట్రో అడుగులు



విజయవాడ, : ఏపీ ప్రభుత్వం విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి కీలకమైన భూసేకరణకు తొలి అడుగు పడింది. ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ టీమ్ గన్నవరం ప్రాంతంలో పర్యటించింది. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టులో ఫేజ్-1 భాగంగా మొదటి కారిడార్ విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి గన్నవరం వరకు ప్లాన్ చేశారు. ఈ రూట్‌లో గన్నవరం దగ్గర నిర్మించాల్సిన మెట్రో స్టేషన్‌ల కోసం 1.35 ఎకరాలను భూమి అవసరం ఉందని గుర్తించారు అధికారులు.గన్నవరంలోనే హెచ్‌సీఎల్ పక్కనే ఎన్టీఆర్ వెటర్నరీ కాలేజీ లైవ్‌స్టాక్ యూనిట్ దగ్గర మొత్తం 61.15 ఎకరాల భూమి ఉంది. దీనిని మెట్రో డిపో నిర్మాణం కోసం సమీకరించాలని నిర్ణయించారు. ఈ భూముల సమీకరణకు సంబంధించి మెట్రోరైలు కార్పొరేషన్ ప్రతినిధులు గన్నవరం తహసీల్దార్, పంచాయతీ రాజ్, ఆర్‌అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, ఇతర శాఖల అధికారులు పర్యటించారు. అక్కడ స్థానికంగా భూసేకరణ రైతుల వివరాలు, అక్కడి పరిస్థితులపై నివేదిక సమర్పించాలని రెవెన్యూ శాఖను కోరారు. అలాగే ప్రతిపాదిత భూముల్లో కొలతలు కూడా తీసుకున్నారు.విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్ట్ లో భాగంగా మొదటి దశలో కారిడార్ 1ఏ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి గన్నవరం వరకు ఉంది. 1బీ కింద పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు వరకు ప్లాన్ చేశారు. మొత్తం దూరం 38.40 కి.మీ కాగా.. ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ.11,009 కోట్లుగా ఉంది. భూసేకరణ కోసం రూ.1,152 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. రెండో దశలో భాగంగా విజజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి అమరావతి (రిజర్వాయర్ స్టేషన్) దూరం: 27.75 కి.మీ ప్రతిపాదించారు. విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్ట్ తొలిదశలో చేపట్టబోయే కారిడార్ 1ఏ, కారిడార్ 1బీ కింద కృష్ణా, ఎన్టీఆర్ రెండు జిల్లాల పరిధిలో 82.66 ఎకరాల భూమి అవసరమని గుర్తించారు. వీటిలో కృష్ణా జిల్లా పరిధిలో 70.95 ఎకరాలు, ఎన్టీఆర్ పరిధిలో 11.71 ఎకరాలు సేకరించాలని నిర్ణయించారు.

మొదటి దశ కారిడార్ 1ఏ రూట్‌లో పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, రైల్వే స్టేషన్ సౌత్ ఒ ఈస్ట్, బీసెంట్ రోడ్, సీతారాంపురం సిగ్నల్, మాచవరం డౌన్, పడవలరేవు, గుణదల, రామవరప్పాడు రింగ్, ప్రసాదం పాడు, ఎనికేపాడు, నిడమానూరు, శ్రీ చైతన్య కాలేజీ, గూడవల్లి, వేల్పూరు, కేసరపల్లి, గన్నవరం విమానాశ్రయం, గన్నవరం బస్టాండ్ వరకు మెట్రో స్టేషన్లు ప్లాన్ చేశారు. 1బీలో పండిట్ నెహ్రూ బస్ స్టేషన్, విక్టోరియా జూబ్లీ మ్యూజియం, ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం, టిక్కెల్ రోడ్డు, డీవీ మేనర్, బెంజ్ సర్కిల్, ఆటోనగర్ గేట్, అశోక్ నగర్, కృష్ణానగర్, కానూరు సెంటర్, తాడిగడప, పోరంకి, పెనమలూరు మీదుగా ప్లాన్ చేశారు.

# బెజవాడలో టీడీపీ, వైసీపీ నేతల మధ్య ఘర్షణ




విజయవాడ : విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో రాజకీయ ఉద్రిక్తత నెలకొంది. గవర్నమెంట్ ప్రింటింగ్ ప్రెస్ వద్ద వైసీపీ వర్గాలు నిర్వహిస్తున్న ధర్నాను స్థానిక ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు నేతృత్వంలో టీడీపీ కార్యకర్తలు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య తోపులాట చోటుచేసుకుంది. వైసీపీ కార్యకర్తలు ప్రింటింగ్ ప్రెస్ సమీపంలో టెంట్లు వేసి ధర్నా చేపట్టారు. ఇది అనధికారికమని, ధర్నా చౌక్ వదిలి ప్రజలకు ఇబ్బంది కలిగించేలా రోడ్డుపై టెంట్లు వేశారని ఎమ్మెల్యో బోండా ఉమ మండిపడ్డారు. టీడీపీ కార్యకర్తలు వైసీపీ టెంట్లను తొలగించడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి ఉద్రిక్తత నెలకొంది. విజయవాడ సెంట్రల్ సహా యాడికి, పొన్నూరులోనూ వైసీపీ ధర్నా చేస్తున్న టెంట్లు తొలగించారు. ఇరు వర్గాలు కుర్చీలు, టమాటాలు, కోడిగుడ్లు విసురుకున్నారు. రంగంలోకి దిగిన పోలీసులు ఇరువర్గాలను అదుపుచేసేందుకు ప్రయత్నిస్తున్నారు.ప్రజాస్వామ్యంలో దీక్ష చేసే హక్కు లేదా? తమపై దాడులు ఎంత వరకు సబబు, రాష్ట్రంలో భయంకరమైన పరిస్థితులు ఉన్నాయని మండిపడ్డావు వైసీపీ నేత మల్లాది విష్ణు. రాష్ట్రంలో శాంతి, భద్రతలు క్షీణించాయని కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని తమ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ఈ దాడులేంటని ప్రశ్నించారు.చంద్రబాబుపై అనవసర విమర్శలు ఊరుకునేది లేదు – బోండా ఉమధర్నా చేసేందుకు ఇక్కడ అనుమతి లేదు, రోడ్డుపై టెంట్ వేసి ధర్నాలు ఏంటని ప్రశ్నించారు ఎమ్మెల్యే బోండా ఉమ. ముఖ్యమంత్రి చంద్రబాబుపై, మంత్రి లోకేష్ పై అనవసర విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు బోండా ఉమ. గత ప్రభుత్వం యువతను మోసం చేసింది..వాళ్లు కల్పించలేని ఉద్యోగాలు ఈ ప్రభుత్వం ఇచ్చిందని స్పష్టం చేశారు బోండా ఉమ. 18వేల మంది డీఎస్సీ పరీక్ష రాసి ఉద్యోగం సంపాదిస్తే వారి జీవితాలు నాశనం చేసేందుకు వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందన్నారు. డీఎస్సీ నిర్వహణ, పారదర్శకతపై చర్చించేందుకు రావాలని మంత్రి లోకేష్ సవాల్ విసిరారు..దానిపై చర్చించే దమ్ము, ధైర్యం జగన్ పార్టీ నేతలకు లేదు..ఇంకోసారి అబద్ధాలు ప్రచారం చేస్తే ఇంటికొచ్చి కొడతాం అని హెచ్చరించారు బోండా ఉమ. ధర్నా చౌక్ లో ఆందోళన చేసి ఉంటే తాము అడ్డుకునేవారం కాదని స్పష్టం చేశారు.జూఖీఅఖ దీక్షా శిబిరంపై టీడీపీ వర్గాల దాడి ఘటపై తీవ్రస్థాయితో విరుచుకుపడ్డారు మాజీ మంత్రి పేర్ని నాని. చంద్రబాబు ప్రభుత్వానికి నూకలు చెల్లాయ్..రౌడీయిజానికి ప్రజలు త్వరలోనే సమాధానం చెబుతారు అన్నారు. బోండా ఉమ అధికారమదంతో..మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు శిబిరంపై దాడి చేశారని..అధికారపార్టీ నేతలు రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. బోండా ఉమ లాంటి వందమంది రౌడీలను పోగేసుకుని చంద్రబాబు, లోకేశ్ శునకానందం పొందినా ఆ ఆనందం ఎన్నో రోజులు నిలవదని, శిశుపాలుడి పాపాల మాదిరిగా లెక్కిస్తున్నారు ప్రజలు అని ఘాటు వ్యాఖ్యలు చేశారు పేర్ని నాని. ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ఇంటికొచ్చి కొడతాం అని బెదిరిస్తున్నారు..మీకు చేతనైంది చేసుకోండి ఎంతమందిని కొడతారో చూస్తాం అని సవాల్ విసిరారు నాని.

# లోకేష్ పొగడ్తల వెనుక కథ ఏంటీ



**విజయవాడ,** : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం అత్యంత ఆసక్తికరమైన అంశం.. మంత్రి, టీడీపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నారా లోకేష్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌పై కురిపిస్తున్న ప్రశంసల వర్షం. మైక్ దొరికినా, డిజిటల్ వేదికలైనా సరే.. అక్కడ స్పేస్ లేకపోయినా సరే.. స్పేస్ సృష్టించుకుని మరీ పవన్‌పై లోకేష్ ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే, ఈ పరిణామంపై తెలుగుదేశం పార్టీకి చెందిన కొంతమంది సోషల్ మీడియా కార్యకర్తల్లో అంతర్గతంగా తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. సొంత పార్టీ కార్యకర్తలు తమ ఉనికి కోసం పోరాడుతుంటే, నేత మాత్రం మిత్రపక్ష నాయకుడికి ఈ స్థాయిలో ప్రాధాన్యం ఇవ్వడం ఏమిటనే చర్చ నడుస్తోందిఈ అసంతృప్తి వెనుక ప్రధానంగా సోషల్ మీడియా పంచాయతీలు అతిపెద్ద కారణంగా కనిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో, ముఖ్యంగా డిజిటల్ స్పేస్‌లో టీడీపీ, జనసేన సోషల్ మీడియా సైన్యాల మధ్య నిరంతరం తీవ్రమైన వార్ నడుస్తూనే ఉంటుంది. ఒక పార్టీ పోస్టులకు మరొక పార్టీ కౌంటర్లు ఇస్తూ, క్రెడిట్ వార్ నడుపుతుంటారు. సహజంగానే టీడీపీ సోషల్ మీడియా విభాగానికి ఆద్యుడు, మార్గదర్శకుడు నారా లోకేష్ అనే భావన శ్రేణుల్లో బలంగా ఉంది. తాము సైబర్ యుద్ధం చేస్తుంటే, తమ నాయకుడే పవన్ కల్యాణ్‌ను అభినందిస్తూ పోస్టులు పెట్టడం, ఆయనను అనవసరంగా హైలైట్ చేస్తున్నారని భావించే కొంతమంది సోషల్ మీడియా శ్రేణులు నిరాశకు గురవుతున్నాయి.అయితే, సోషల్ మీడియా విభేదాలకు విరుద్ధంగా నారా లోకేష్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. సోషల్ మీడియాలో జరుగుతున్న దాడి, సైబర్ యుద్ధాల వెనుక తన ప్రమేయం లేదని, కూటమి ఐక్యతకు తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేయడమే లోకేష్ ప్రధాన ఉద్దేశం. పార్టీల మధ్య మైండ్ గేమ్‌లు, శ్రేణుల మధ్య విభేదాలను అణచివేయకపోతే అది ప్రభుత్వ మనుగడకే ప్రమాదకరమని గ్రహించిన లోకేష్, పవన్‌తో ఉన్న వ్యక్తిగత అనుబంధాన్ని, గౌరవాన్ని బహిరంగంగా చాటుకోవడం ద్వారా గ్రౌండ్ లెవల్‌లోని సోషల్ మీడియా సైనికులకు ఒక పరోక్ష హెచ్చరిక సగటు సందేశంగా పంపుతున్నారు.రాజకీయాల్లో పొత్తులను సుదీర్ఘకాలం నడపడం, భాగస్వామ్య పక్షాల మధ్య ఎలాంటి మిస్ అండర్‌స్టాండింగ్స్ రాకుండా చూసుకోవడం కత్తిమీద సాము వంటిదే. గత అనుభవాలతో చిన్నపాటి కమ్యూనికేషన్ గ్యాప్ కూడా ప్రత్యర్థి పార్టీ అయిన వైఎస్సార్‌సీపీకి రాజకీయంగా లాభిస్తుందనేది కూటమి పెద్దల వ్యూహం. చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయిన సమయంలో పవన్ కల్యాణ్ చూపించిన చొరవ, ధైర్యాన్ని లోకేష్ తరచూ గుర్తుచేసుకుంటూ కృతజ్ఞతా భావాన్ని ప్రదర్శిస్తున్నారు. ఇది కేవలం రాజకీయ పొగడ్త మాత్రమే కాకుండా, విశ్వసనీయతను కాపాడుకునే ప్రక్రియ. మరో కీలకమైన అంశం ఏమిటంటే, కూటమి ప్రభుత్వంలో పవన్ కల్యాణ్ ఇమేజ్ అత్యంత ప్రాధాన్యమైనవి. చంద్రబాబు తర్వాత టీడీపీకి లోకేష్ భావి నాయకుడిగా ఎదిగే క్రమంలో.. జనసేనానితో సత్సంబంధాలు కాపాడుకోవడం భవిష్యత్ రాజకీయ స్థిరత్వానికి చాలా అవసరం. టీడీపీ కార్యకర్తలను, సోషల్ మీడియా యోధులను ఎంతమాత్రం విస్మరించకుండానే, పవన్ కళ్యాణ్ గౌరవానికి ఎక్కడా భంగం వాటిల్లకుండా లోకేష్ అడుగులు వేస్తున్నారు. శ్రేణుల మధ్య పోటీ తత్వం సహజమే అయినా, కూటమి ధర్మాన్ని నిలబెట్టుకోవడమే ప్రాథమిక లక్ష్యమని చాటడం ఇందులో అంతర్లీన వ్యూహం.నారా లోకేష్ అనుసరిస్తున్న ఈ పొగడ్తల వ్యూహం కేవలం వ్యక్తిగత అభిమానం కాక, ఒక దీర్ఘకాలిక రాజకీయ వ్యూహంగా కనిపిస్తోంది. సోషల్ మీడియాలో జరుగుతున్న చిన్నచిన్న పంచాయతీలను పక్కన పెట్టి, కూటమి బంధాన్ని మరింత బలోపేతం చేయడమే ఏపీ ప్రభుత్వ స్థిరత్వానికి మూలస్తంభమని లోకేష్ స్పష్టం చేస్తున్నారు. కార్యకర్తల అసంతృప్తి తాత్కాలికమే అయినా, కూటమి మైత్రి నిలబడితేనే అధికారం సుస్థిరంగా ఉంటుందనే సందేశాన్ని ఆయన డిజిటల్ .రాజకీయ వేదికల ద్వారా సమర్థవంతంగా అందిస్తున్నారని అనుకోవచ్చు.

# కేబినెట్ భేటీకి పవన్ డుమ్మా...రీజన్ అదేనా



**విజయవాడ,** : అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మరోసారి డుమ్మా కొట్టారు. ఇంత వరకు వేర్వేరు కారణాలు చెబుతూ వచ్చారు. ఇప్పుడు మాత్రం మంగళగిరిలోనే ఉన్నప్పటికీ ఆయన భేటీకి హాజరుకాకపోవడంపై రకరకాల ప్రచారాలు జరుగుతున్నాయి. ఇలా మంత్రివర్గ సమావేశాలకు పవన్ గైర్హాజరు కాకపోవడం ఇదే మొదటిసారి కాదు. గతంలో ఇలాంటివి జరిగాయి. అయితే అప్పట్లో ఇటు ప్రభుత్వం అటు జనసేన ఏవోవో కారణాలు చెబుతూ వచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఏం జరుగుతోందన్న చర్చ తీవ్రంగా సాగుతోంది. బహిరంగ సభల్లో కూటమి ప్రభుత్వం 15 ఏళ్లు ఉండాలంటూ ప్రసంగాలు చేస్తున్న నాయకులు నాలుగు గోడల మధ్య మాత్రం ఒకరంటే ఒకరికి పడటం లేదని ప్రచారం జరుగుతోంది. ఈ మధ్య కాలంలో ప్రారంభోత్సవాల్లో తన ఫొటో కనిపించకుండా చేస్తున్నారంటూ పవన్ నవ్వూ చెబుతున్న ఓ వీడియో బాగా వైరల్ అయింది. ఆ మధ్య ప్రశ్న రావణ్ కేసు విషయంలో కూడా పవన్ అలిగారని కూడా ప్రచారం జరిగింది. మొదటి నుంచి ఇలాంటి ప్రచారాలు చాలానే వచ్చాయి. కానీ వాటని కొట్టిపారేస్తూ మేమంతా ఒకటిగానే ఉన్నామంటూ నేతలు బహిరంగ సభల్లో చెప్పుకుంటూ వచ్చారు. కానీ ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు మాత్రం తేడాగానే ఉన్నాయి. ప్రతి వారం ఏదో విషయంపై మంత్రివర్గ సమావేశం జరుగుతూనే ఉంది. అయితే వ్యక్తిగత పనులు, శాఖాపరమైన టూర్‌లలో ఉన్న వారు మాత్రం తాము మంత్రివర్గ సమావేశానికి హాజరుకాలేకపోతున్నామనే సమాచారం ముఖ్యమంత్రికి అందజేస్తారు. గతంలో జరిగి సమావేశాలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హాజరుకాలేని పరిస్థితి ఏర్పడింది. తన తల్లి ఆరోగ్యం బాగాలేనప్పుడు ఒకసారి, తర్వాత ముక్కు సర్జరీ జరిగినప్పుడు, భుజానికి సర్జరీ జరిగినప్పుడు, తర్వాత వైద్యులు రెస్ట్ తీసుకోమన్నారని మరోసారి ఇలా పలు దఫాలుగా మంత్రిమండలి సమావేశానికి రాలేదు. మరికొన్ని సందర్భాల్లో వచ్చినా మధ్యలోనే వెళ్లిన ఘటనలు కూడా ఉన్నాయి. సర్జరీ జరిగిన తర్వాత తన చేతికి కట్టుతోనే ఈ మధ్య కాలంలో పార్టీ, తన శాఖాపరమైన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను తన టీమ్ సోషల్ మీడియాలో పోస్టు చేస్తోంది. మొన్న భోగాపురం ప్రారంభోత్సవంలో కూడా పాల్గొన్నారు. ఇన్ని సందర్భాల్లో కట్టుతోనే పాల్గొన్న పవన్ కల్యాణ్ ఇవాళ మంత్రివర్గ సమావేశానికి రాకపోవడంతో ఏదో తేడాగా ఉంది సీనూ అంటున్నారు ప్రత్యర్థులు.ఒకట్రెండు సందర్భాల్లో చంద్రబాబు టీంలోని ఒకరిద్దరి మంత్రులతో పవన్ కల్యాణ్ విభేదించారని ప్రచారంలో ఉంది. మొదట్లోనే హోంశాఖ పని తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. ఆమె తన శాఖపై పట్టు సాధించలేదని సుతిమెత్తగా విమర్శలు చేశారు. అప్పట్లో ఆ కామెంట్స్ బాగా వైరల్ అయ్యాయి. సమయం వచ్చినప్పుడల్లా హోంశాఖ తన చేతిలో ఉంటే వైసీపీ వాళ్ల ఆటలు ఇలా సాగనిచ్చేవాడిని కాదంటూ ఆరోపణలు చేశారు. అమరావతి భూసేకరణ విషయంలో మంత్రి నారాయణతో కూడా విభేదించారని టాక్ వచ్చింది. దీనిపై అధికారిక సమాచారం లేకపోయినా, దీనిపై చర్చించిన మంత్రిమండలి భేటీ నుంచే మధ్యలో నడుం నొప్పి ని చెప్పి వెళ్లిపోయారని అంటారు. దీనిపై ఇరు వర్గాల నుంచి ఎలాంటి క్లారిటీ లేదు. రావణ్ విషయంలో కూడా టీడీపీ నేతలు సహకరిస్తున్నారని, బెయిల్ ఇవ్వడంలో కీలక పాత్ర పోషించారని పవన్ నమ్ముతున్నారు. పవన్ ఒత్తిడి కారణంగానే కఠినమైన సెక్షన్లు పెట్టినట్టు ప్రచారంలో సాగుతోంది. ఒకానొక దశలో తన సెక్యూరిటీని కూడా తిరిగి పంపించేందుకు పవన్ రెడీ అయ్యారని ఇదే విషయం డీజీపీకి చెప్పినట్టు వార్తలు వస్తున్నాయి. అందుకే ప్రభుత్వం ఆ విషయంలో అన్ని కేసులు పెట్టాల్సి వచ్చిందని కూడా అంటున్నారు. ఇలా పలు కారణాలతో పవన్, చంద్రబాబు మధ్య విభేదాలు ఉన్నాయని చర్చించుకుంటున్నారు. ఇవాళ జరిగిన సమావేశంలో కూడా అమరావతిలో ఏర్పాటు చేయబోయే విమానాశ్రయం భూముల వ్యవహారంపై చర్చించనున్నారని ప్రచారం జరిగింది. అందుకే పవన్ కల్యాణ్ డుమ్మా కొట్టాడని అంటున్నారు. మంత్రివర్గ సమావేశంలో చర్చల్లో పాల్గొన్న తర్వాత తీసుకున్న నిర్ణయాలపై మినిట్స్ రాస్తారు. వాటిపై అందరు మంత్రులు సంతకాలు చేయాల్సి ఉంటుంది. ఇందులో ఇష్టం లేనివి ఉంటే దాన్ని వ్యతిరేకిస్తూ అక్కడ కామెంట్స్ రాయాల్సి ఉంటుంది. అలా చేస్తే మరింత సంచలనం అవుతుందని అందుకే చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలకు ఒకే చెప్పలేక, కాదని అనలేక ఇలా మంత్రివర్గ సమావేశాలకు డుమ్మా కొడుతున్నారని అంటున్నారు.

# కేసుల్లో నేతలు... కిం కర్తవ్యం



విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, మాజీ మంత్రులు, కీలక నేతలు వరుసగా క్రిమినల్ కేసుల్లో ఇరుక్కుని ముందస్తు బెయిళ్ల కోసం హైకోర్టు మెట్లు ఎక్కడం లేదా అజ్ఞాతంలోకి వెళ్లడం ఇప్పుడు అత్యంత చర్చనీయాంశంగా మారింది. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం భూకబ్జా, డెత్ సర్టిఫికెట్ల ఫోర్జరీ కేసుల విచారణ నెదుర్కొనడం, గుంటూరు మాజీ ఎమ్మెల్యే ముస్తఫా కిడ్నాప్ వివాదంలో చిక్కుకోవడం, మహిళా ఎస్‌ఐపై దౌర్జన్యం ఆరోపణలతో ఆముదాలవలస ఇన్‌ఛార్జ్ చింతాడ రవికుమార్ అజ్ఞాతంలోకి వెళ్లడం వంటి వరుస ఘటనలు విపక్షాన్ని తీవ్ర ఆత్మరక్షణలో పడేశాయి.ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్టు అయ్యారు. ఆర్కే రోజా, కైలే అనిల్ కుమార్, విశ్వేశ్వర్ రెడ్డి వంటి కీలక నాయకులు సైతం రకరకాల క్రిమినల్ కేసులు, అరెస్టు భయంతో కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోందని, వైఎస్సార్‌సీపీ నేతలను భయాందోళనకు గురిచేసేందుకే పోలీసులు, యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తూ అబద్ధపు కేసులు బనాయిస్తున్నారని పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. అయితే, ప్రస్తుతం వెలుగులోకి వస్తున్న కేసులు ఎక్కువగా రాజకీయాలకు సంబంధం లేనివి. భూక్రమబద్ధీకరణ పత్రాల ఫోర్జరీ, బ్రతికి ఉన్న వ్యక్తిని చనిపోయినట్లు చూపించడం , సివిల్ తగాదాల్లో అపహరణలు , ఆన్-డ్యూటీ మహిళా పోలీసులపై భౌతిక దౌర్జన్యాలు వంటి తీవ్రమైన నాన్-బెయిలబుల్ క్రిమినల్ కేసులు .గత ఐదేళ్ల పాలనలో నియోజకవర్గాల్లో తిరుగులేని ఆధిపత్యం చెలాయించిన నాయకులు, ప్రభుత్వం మారిన తర్వాత కూడా తమ పాత ధోరణినే కొనసాగించడం. స్థానిక అధికార యంత్రాంగంపై భౌతిక దాడికి దిగడం లేదా చట్టవ్యతిరేక భూ లావాదేవీలలో భాగస్వాములు కావడం ద్వారా స్వయంగా కూటమి ప్రభుత్వానికి లీగల్ ఆధారాలను అందించి ఉచ్చులో చిక్కుకుంటున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. అదే సమయంలో సానుభూతి కోసం వైఎస్సార్‌సీపీ ఎంచుకున్న వ్యూహాత్మక రాజకీయ బాధితులుగా నిలిచే స్ట్రాటజీ కూడా కావొచ్చని భావిస్తున్నారు. తాము ప్రతిపక్షంలో ఉన్నామని, ప్రభుత్వం కావాలనే కేసులు పెడుతోందని ప్రజల్లో చూపించుకోవడం ద్వారా రాజకీయంగా మైలేజ్ పొందే ప్రయత్నం జరుగుతోందనే అభిప్రాయం ఉంది. అయితే, సివిల్ వివాదాలు, వ్యక్తిగత క్రిమినల్ ఆరోపణలు ఉన్న కేసుల్లో ఈ పొలిటికల్ విక్టిమ్ కార్డ్ సరిగ్గా పనిచేయదన్న అభిప్రాయం కూడా వినిపిస్తోంది. సామాన్య ప్రజలు భూకబ్జాలు, కిడ్నాప్ కేసులను పొలిటికల్ వెండెట్టాగా చూడటానికి సిద్ధంగా లేకపోవడమే వైఎస్సార్‌సీపీ నరేటివ్‌కు అతిపెద్ద అడ్డంకిగా మారిందని అంటున్నారు. ఈ వరుస అరెస్టులు, ముందస్తు బెయిళ్ల కొట్టివేత పరిణామాలు వైఎస్సార్‌సీపీ కేడర్‌ను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. నియోజకవర్గ స్థాయిలో నడిపించే ప్రధాన నాయకులే రోజులు, వారాల తరబడి అజ్ఞాతంలోకి వెళ్లడం లేదా కోర్టుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తుండటంతో స్థానిక శ్రేణుల్లో నాయకత్వ శూన్యత ఏర్పడుతోంది. ద్వితీయ శ్రేణి నాయకులు కనీసం నిరసన ప్రదర్శనలు చేసేందుకు కూడా వెనకడుగు వేసేలా ఈ చట్టపరమైన చర్యలు మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో వైఎస్సార్‌సీపీ తన డిఫెన్సివ్ మైండ్‌సెట్ నుండి బయటపడటం అత్యంత క్లిష్టంగా మారనుంది. చట్టబద్ధమైన నేరాలకు, రాజకీయ కక్షసాధింపు చర్యలకు మధ్య వ్యత్యాసాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో వైఎస్సార్‌సీపీ లీగల్, మీడియా విభాగాలు విఫలమవుతున్నాయని స్పష్టమవుతోంది.

# నేతన్నలకు చేయూత

విజయవాడ, : ఆంధ్రప్రదేశ్‌లో చేనేత కార్మికుల సంక్షేమానికి, వారి వృత్తిని పరిరక్షించేందుకు ప్రజా ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. చేనేత కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునే లక్ష్యంతో 'నేతన్న సేవలో' అనే సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. 12వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లా చీరాలలో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ పథకం కింద రాష్ట్రంలోని అర్హులైన ప్రతి చేనేత కుటుంబానికి రూ.25,000 చొప్పున ఆర్థిక సాయం అందనుంది. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 71,536 చేనేత కుటుంబాలకు మొత్తం రూ.179 కోట్లు జమ కానున్నాయి. ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇవ్వనప్పటికీ, చేనేత వృత్తిని, దాని వారసత్వాన్ని కాపాడాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ బృహత్తర పథకాన్ని అమలు చేస్తోంది.ఈ కొత్త పథకంతో పాటు ఇప్పటికే ప్రభుత్వం చేనేత రంగానికి అనేక విధాలుగా మద్దతు అందిస్తోంది. చేనేత కుటుంబాలకు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్‌లకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తోంది. దీనివల్ల 62,541 చేనేత కుటుంబాలు, 10,032 పవర్‌లూమ్ యూనిట్లకు ప్రయోజనం చేకూరుతోంది. ఇందుకోసం ప్రభుత్వం ఏటా రూ.150 కోట్లు వెచ్చిస్తోంది. అంతేకాకుండా, చేనేతల వృద్ధాప్య పింఛన్ వయసును 50 ఏళ్లకు తగ్గించి, రాష్ట్రవ్యాప్తంగా 85 వేల మందికి నెలకు రూ.4,000 చొప్పున పింఛన్ అందిస్తోంది. ఈ పింఛన్ల కోసం ఏటా రూ.420 కోట్లు ఖర్చు చేస్తోంది. చేనేత కార్మికులకు ప్రభుత్వం అందిస్తున్న ఈ భరోసా వారి జీవనోపాధికి అండగా నిలుస్తోంది.చేనేత రంగాన్ని మౌలికంగా బలోపేతం చేసేందుకు కూడా ప్రభుత్వం దీర్ఘకాలిక చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు క్యాష్ క్రెడిట్ రూపంలో రూ.79 కోట్లు అందించింది. ఉప్పాడలో ప్రత్యేక మౌలిక సదుపాయాల ప్రాజెక్టు, మంగళగిరిలో హ్యాండ్లూమ్ పార్కు, రాజధాని అమరావతిలోని శాఖమూరులో చేనేత, హస్తకళల మ్యూజియం ఏర్పాటుకు కూడా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. భవిష్యత్తులో విశాఖపట్నంలో రూ.4,200 కోట్ల భారీ పెట్టుబడితో సుస్థిర టెక్స్‌టైల్ రీసైక్లింగ్ యూనిట్ ఏర్పాటు కానుండటం ఈ రంగ అభివృద్ధికి మరింత ఊతమివ్వనుంది.ఈ పథకం ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చీరాలలో పర్యటించనున్నారు. ఉదయం 10:30 గంటలకు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరి, వేటపాలెం మండలం కొత్తపేటకు చేరుకుంటారు. ఉదయం 11:05 గంటలకు అక్కడ ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగిస్తారు.


# 205 మండలాల్లో దారుణ పరిస్థితులు..



ఏలూరు, : ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నాయి. ఖరీఫ్ సీజన్ మొదలై రెండు నెలలు అవుతున్నా వర్షాలు మాత్రం కురవడం లేదు. కొన్ని జిల్లాల్లో తేలికపాటి వానలు మినహా పెద్దగా వర్షాలు ఎక్కడా పడలేదు. దీంతో రాష్ట్రంలోని 205 మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.. ఇటు రాష్ట్రవ్యాప్తంగా సాగు విస్తీర్ణం కూడా దారుణంగా తగ్గిపోయింది. ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు కష్టాలు మొదలయ్యాయి.. ఖరీఫ్ మొదలై రెండు నెలలు గడిచినా రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఎదురవుతున్నాయి. జూన్ 1 నుంచి ఆగస్టు 3 వరకు చూస్తే రాష్ట్రంలో సాధారణ వర్షపాతంతో పోలిస్తే 50.80శాతం తక్కువ వానలు పడ్డాయి. అలాగే రాష్ట్రంలో పంటలు కూడా సాధారణ విస్తీర్ణంలో 43% మాత్రమే సాగయ్యాయి. ఇప్పటికే రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది.. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40.8 డిగ్రీలు నమోదైందంటే పరిస్థితి ఎలా అర్థం చేసుకోవచ్చు. వచ్చే మూడు నెలల్లోనూ రాష్ట్రంలో తక్కువ వర్షపాతం నమోదవుతుందని అంచనా వేస్తుండటంతో రైతులు ఆందోళనలో ఉన్నారు.గత మూడు, నాలుగు రోజులుగా రాష్ట్రంలో చెదురుమదురు వర్షాలు మాత్రమే పడుతున్నాయి. కొన్ని జిల్లాల్లో 6 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదైనా సరే పరిస్థితి ఏమాత్రం మారలేదు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అన్ని జిల్లాల్లో లోటు వర్షపాతమే నమోదైంది. రాష్ట్రంలోనే అత్యధికంగా అన్నమయ్య జిల్లాలో 73.50శాతం లోటు వర్షపాతం నమోదైంది. విశాఖపట్నం జిల్లాలో సాధారణం కంటే 66.80శాతం, చిత్తూరు జిల్లాలో 63.50శాతం, ప్రకాశం జిల్లాలో 59.70శాతం, కడప జిల్లాలో 59.20శాతం, పశ్చిమగోదావరి జిల్లాలో 57.60శాతం, శ్రీకాకుళం జిల్లాలో 57.20శాతం, తూర్పుగోదావరి జిల్లాలో 53.60శాతం, పార్వతీపురం మన్యం జిల్లాలో 50.90శాతం, మార్కాపురం జిల్లాలో 50.20శాతం తక్కువ వర్షాలు పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా 397 మండలాల్లో లోటు వర్షపాతం.. 205 మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నాయి.ఖరీఫ్ సీజన్‌లో సాధారణ సాగు విస్తీర్ణం 77 లక్షల ఎకరాలు ఉంటే.. ఇప్పటి వరకు 33.29 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేశారు. వరి నాట్లు 38 ఎకరాల్లో వేయాల్సి ఉంటే.. కేవలం 15 లక్షల ఎకరాలకు పరిమితం అయ్యింది. కంది 7.50 లక్షల ఎకరాల్లో సాగు చేయాల్సి ఉండగా.. 3.60 ఎకరాల్లో మాత్రమే సాగు చేశారు. వేరుశనగ 9.67 లక్షల ఎకరాల్లో సాగు చేయాల్సి ఉండగా.. అది కేవలం 2.27 లక్షల ఎకరాలకే పరిమితమైంది. అంతేకాదు చిత్తూరు జిల్లా, అన్నమయ్య జిల్లాల్లో 88శాతం.. అనంతపురం జిల్లాలో 87శాతం, నంద్యాల జిల్లాలో 56శాతం సాగు విస్తీర్ణం తగ్గింది

# థిస్సెన్‌క్రుప్‌తో భెల్ కీలక ఒప్పందం

హరిత హైడ్రోజన్ ఉత్పత్తి సాంకేతికతను దేశీయంగా అందుబాటులోకి తెచ్చేందుకు భారత్ హెవీ ఎలక్ట్రికల్ లిమిటెడ్ (భెల్), జర్మనీకి చెందిన హైడ్రోజన్ టెక్నాలజీ సంస్థ థిస్సెన్‌క్రుప్ నుసెరా ఇండియాలు కీలక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. నీటి నుంచి హరిత హైడ్రోజన్‌ను వేరు చేసేందుకు ఉపయోగించే అత్యాధునిక 'ఆల్కలైన్ వాటర్ ఎలక్ట్రోలైజర్' వ్యవస్థల దేశీయ తయారీ, దశలవారీగా స్వదేశీకరణ లక్ష్యంగా ఈ రెండు సంస్థలూ చేతులు కలిపాయి. హైదరాబాద్ రామచంద్రాపురంలో ఉన్న భెల్ భారీ విద్యుత్ పరికరాల ప్లాంట్ (హెచ్‌పీఈపీ)లో వీటిని తయారు చేయనున్నట్లు సమాచారం. ఈ సరికొత్త భాగస్వామ్యం ద్వారా దశలవారీగా హైదరాబాద్ ప్లాంట్‌కు దాదాపు రూ.10,000 కోట్ల వరకూ పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని అంచనా. దిల్లీలోని భెల్ కార్యాలయంలో హైదరాబాద్ హెచ్‌పీఈపీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై.శ్రీనివాసరావు, థిస్సెన్‌క్రుప్ నుసెరా ఇండియా సీఈఓ కిరణ్ జోసెఫ్ తదితరులు ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు.



తద్వారా దేశీయంగా రానున్న గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుల టెండర్లలో ఉమ్మడిగా పాల్గొనాలని ఇరు సంస్థలూ నిర్ణయించాయి. భారత గ్రీన్ హైడ్రోజన్‌మార్కెట్లో థిస్సెన్‌క్రుప్ నుసెరా వరుసగా చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగానే ఈ ఒప్పందం కుదిరింది. దేశీయ డెవలపర్ జునో జౌల్‌కు చెందిన 260 మెగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుకు సంబంధించి అధ్యయన కాంట్రాక్టునూ ఈ సంస్థ దక్కించుకుంది.

# పూర్తి భారతీయ కంపెనీగా స్విగ్గీ



ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ సరికొత్త మైలురాయిని అందుకుంది. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు సమర్పించిన నివేదిక ప్రకారం, జూలై 6 నాటికి స్విగ్గీలో విదేశీ పెట్టుబడులు 49.76 శాతానికి తగ్గగా, దేశీయ ఇన్వెస్టర్ల వాటా 50.24 శాతానికి పెరిగింది. దీంతో స్విగ్గీ అధికారికంగా 'భారతీయ యాజమాన్య సంస్థ'గా అవతరించింది. అయితే, కంపెనీ ఆశిస్తున్న పూర్తి స్థాయి 'భారతీయ యాజమాన్యం, నియంత్రణలో ఉన్న సంస్థ' (ఐఓసీసీ) హోదాను సాధించడానికి మాత్రం ఇంకా ఒక అడుగు దూరంలో నిలిచింది. ఈ హోదా కోసం మే నెలలో జరిగిన వాటాదారుల ఓటింగ్‌లో 'ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్' సవరణకు 75 శాతం మేజారిటీ అవసరం కాగా, కేవలం 72.36 శాతం మద్దతు మాత్రమే లభించడంతో ఆ ప్రతిపాదన వీగిపోయింది. ప్రస్తుత వాటాల మార్పు వల్ల కంపెనీ నిర్వహణ, వ్యాపార కార్యకలాపాలు లేదా బోర్డు ఓటింగ్ హక్కులలో ఎలాంటి తక్షణ మార్పులు ఉండబోవని స్విగ్గీ స్పష్టం చేసింది. స్విగ్గీకి ఐఓసీసీ హోదా వ్యూహాత్మకంగా ఎంతో కీలకం. అది లభిస్తే కంపెనీ తన ఇన్‌స్టామార్ట్ క్విక్ కామర్స్ వ్యాపారంలో నేరుగా సరుకు నిల్వలను (ఇన్వెంటరీ) కలిగి ఉండే అవకాశం పొందుతుంది. దీంతో కొనుగోలు, గిడ్డంగుల నిర్వహణ, సరఫరా గొలుసుపై మెరుగైన నియంత్రణతో పాటు వ్యాపార లాభదాయకత కూడా పెరిగే అవకాశం ఉంది.

# సుప్రీం ఆదేశాలతో దిగొచ్చిన ఎన్సీఆర్టీ...

న్యూఢిల్లీ : న్యాయవ్యవస్థపై వివాదానికి దారితీసిన 8వ తరగతి సోషల్ సైన్స్ పాఠ్యపుస్తకాన్ని జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్సీఆర్టీ) పూర్తిగా సవరించింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు వివాదాస్పద అంశాల్ని తొలగించి కొత్త అధ్యాయాన్ని విడుదల చేసింది. న్యాయ వ్యవస్థలో అవినీతి, కోర్టుల్లో భారీగా కేసుల పెండింగ్, కీలక తీర్పులకు సంబంధించిన అంశాల్ని తొలగించగా– ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్), ట్రైబ్యునల్స్, ప్రత్యా మ్నాయ వివాద పరిష్కార విధానాలపై కొత్త సమాచరాన్ని చేర్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో విడుదలైన 8వ తరగతి సోషల్ సైన్స్ పుస్తకంలోని 'ది రోల్ ఆఫ్ ది జ్యుడీషియరీ ఇన్ సొసైటీ' అధ్యాయంలో న్యాయ వ్యవస్థలో అవినీతి, కేసుల పెండింగ్, మౌలిక వసతుల కొరత, న్యాయమూర్తుల కొరత వంటి అంశాలు ఉండటంతో తీవ్ర వివాదం చెలరేగింది.

ఈ అధ్యాయం– న్యాయ వ్యవస్థ ప్రతిష్టను దెబ్బతీసేలా ఉందని అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీనిపైనే సుప్రీం ర్టు సుమోటాగా విచారణ చేపట్టింది. అనంతరం పాఠ్య పుస్తకానికి సంబంధించిన ముద్రణ పూర్తయిన, డిజిటల్ కాపీలు అన్నింటినీ వెంటనే ఉపసంహరించాలని ఆదేశించింది. అలాగే ఆ పుస్తకాన్ని మళ్లీ



ముద్రించడం, డిజిటల్ రూపంలో ప్రచురించడం లేదా పంపిణీ చేయడంపై పూర్తి నిషేధం విధించింది. ఈ నేపథ్యంలో ఎన్సీఆర్టీ కూడా క్షమాపణలు చెప్పింది.

# వక్ఫ్‌లో అవినీతిని ప్రశ్నించరెందుకు: యోగి

యుపి: అయోధ్య రామాలయ విరాళాల కేసు ఆధారంగా సనాతన ధర్మంపై దాడి చేస్తున్న విపక్షాలు... వక్ఫ్ విషయంలో మాత్రం నోరు తెరవటం లేదని ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ విమర్శించారు. వక్ఫ్‌కు సంబంధించిన విషయాలపై ప్రతిపక్షాల నోళ్లకు తాళాలు ఎందుకు పడతాయని ప్రశ్నించారు. "సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్‌లు ఊసరవెల్లికన్నా వేగంగా రంగులు మారుస్తున్నాయి. రామాలయ నిర్మాణాన్ని వ్యతిరేకించిన పార్టీలు ఇప్పుడు అయోధ్యలో మత విశ్వాసాలకు విఘాతం కలిగిందని అంటున్నాయి.



# మరోసారి ధరలు పెంచిన ట్రయంఫ్...

ప్రముఖ బ్రిటీష్ మోటార్‌సైకిల్ కంపెనీ ట్రయంఫ్ తన 350 సిరీస్ బైకుల ధరలను మరోసారి పెంచింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో తక్కువ సామర్థ్యం గల ఇంజిన్‌తో ఈ సిరీస్‌లో బైకులను విడుదల చేసిన తర్వాత, జూన్‌లో ఒకసారి ధరలు పెంచింది. ఇప్పుడు రెండోసారి కూడా అన్ని మోడళ్ల ధరలను కంపెనీ సవరించింది. తాజా పెంపు 1.22 శాతం నుంచి 5.03 శాతం వరకు ఉంది. ఈ పెంపు తక్కువే అయినప్పటికీ, విడుదలైన మూడు నెలల వ్యవధిలోనే రెండుసార్లు ధరలు పెరగడం కొనుగోలుదారులపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా తక్కువ జీఎస్టీ (18 శాతం) ప్రయోజనంతో ఈ బైక్‌లను మరింత ఆకర్షణీయమైన ధరలో అందించాలని కంపెనీ భావించినప్పటికీ, వరుస ధరల పెంపుతో ఆ విలువ ప్రయోజనం కొంత తగ్గినట్లుగా కనిపిస్తోంది. ధరల పెంపులో స్పీడ్ టీ4పై అత్యధికంగా రూ. 10 వేలు పెరగడంతో దీని ధర రూ.1.99 లక్షల నుంచి రూ.2.09 లక్షలకు పెరిగింది. లాంచ్ ధరతో పోలిస్తే ఇప్పుడు ఇది రూ.14,000 ఎక్కువ. స్పీడ్ 400 ధర రూ.2.34 లక్షల నుంచి రూ.2.40 లక్షలకు, స్క్రాంబ్లర్ 400ఎక్స్ రూ.2.59 లక్షల నుంచి రూ.2.65 లక్షలకు, థ్రక్స్టన్ 400 రూ.2.70 లక్షల నుంచి రూ.2.75 లక్షలకు, ముఖ్యంగా తక్కువ జీఎస్టీ (18 శాతం) ప్రయోజనంతో ఈ బైక్‌లను మరింత ఆకర్షణీయమైన ధరలో అందించాలని కంపెనీ భావించినప్పటికీ, వరుస ధరల పెంపుతో ఆ విలువ ప్రయోజనం కొంత తగ్గినట్లుగా కనిపిస్తోంది. ధరల పెంపులో స్పీడ్ టీ4పై అత్యధికంగా రూ. 10 వేలు పెరగడంతో దీని ధర రూ.1.99 లక్షల నుంచి రూ.2.09 లక్షలకు పెరిగింది.స్క్రాంబ్లర్ 400 ఎక్స్‌సీ రూ.2.94 లక్షల నుంచి రూ.2.99 లక్షలకు పెరిగాయి. ట్రాకర్ 400పై మాత్రం తక్కువగా రూ.3,000 పెంచగా, ధర రూ.2.49 లక్షలకు చేరింది.



# మెటాకు ఏకంగా రూ.120 లక్షల కోట్ల జరిమానా?




సోషల్ మీడియా దిగ్గజం, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌ల మాతృసంస్థ 'మెటా' (ఓవబిజీ) ప్రపంచ కార్పొరేట్ చరిత్రలోనే ఎన్నడూ ఎరుగని భారీ సంక్షోభంలో పడింది. పిల్లలను తమ యాప్స్‌కు బానిసలుగా మార్చారనే తీవ్ర ఆరోపణలపై అమెరికాలోని నాలుగు రాష్ట్రాలు మెటా సంస్థపై ఏకంగా 1.4 ట్రిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో సుమారు రూ. 120 లక్షల కోట్లు) జరిమానా విధించాలని కోర్టును ఆశ్రయించాయి. టెక్నాలజీ ఇండస్ట్రీ చరిత్రలోనే ఇంతపెద్ద మొత్తంలో పెనాల్టీ డిమాండ్ చేయడం ఇదే తొలిసారి అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే.. ప్రస్తుతం మెటా సంస్థ మొత్తం మార్కెట్ విలువే 1.5 ట్రిలియన్ డాలర్లు కాగా, అందులో దాదాపు 90 శాతం కంటే ఎక్కువ మొత్తాన్ని జరిమానా రూపంలో డిమాండ్ చేస్తున్నారు. ఈ కేసు విచారణ ఆగస్టులో కాలిఫోర్నియా ఫెడరల్ కోర్టులో జరగనుంది. ఇది కేవలం అకౌంట్ హ్యాకింగ్ లేదా డేటా లీక్‌కు సంబంధించిన సాధారణ కేసు కాదు. పిల్లలు, టీనేజర్ల మానసిక జీవితాలతో ఆడుకున్నారనేది ప్రధాన ఆరోపణ. కాలిఫోర్నియా, కొలరాడో, కెంటుకీ, న్యూజెర్సీ రాష్ట్రాలు దాఖలు చేసిన పిటిషన్ ప్రకారం.. పిల్లలు, యువత ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ యాప్‌ల నుంచి బయటకు రాకుండా, ఎక్కువ సమయం స్క్రీన్‌లకే అతుక్కుపోయేలా మెటా సంస్థ తన అల్గారిథమ్‌లను ఉద్దేశపూర్వకంగా డిజైన్ చేసింది. తమ ప్లాట్‌ఫారమ్‌లు చాలా సురక్షితమైనవని మెటా బయటకు నమ్మబలికింది. కానీ, అంతర్గతంగా ఈ యాప్స్ వల్ల పిల్లలకు జరుగుతున్న నష్టంపై కంపెనీకి ముందే పూర్తి సమాచారం ఉందని ఈ రాష్ట్రాలు ఆరోపిస్తున్నాయి. ఎండ్‌లెస్ స్క్రోలింగ్ ఫీడ్, నోటిఫికేషన్ అలర్ట్స్, లైక్ సిస్టమ్, రికమెండేషన్ అల్గారిథమ్స్ వంటివన్నీ పిల్లలను అడిక్ట్ చేయడానికే పెట్టారని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనివల్ల లక్షలాది మంది పిల్లల్లో తీవ్ర ఆందోళన (ఎనిలీతివబిఎ), డిప్రెషన్, నిద్రలేమి, సోషల్ మీడియా వ్యసనం వంటి మానసిక సమస్యలు పెరిగాయని మండిపడ్డారు. ప్రస్తుతం ఈ 4 రాష్ట్రాలతో పాటు మరో 14 రాష్ట్రాలు కూడా మెటాపై విడివిడిగా చట్టపరమైన చర్యలకు సిద్ధమవుతున్నాయి. ఈ రూ.120 లక్షల కోట్ల భారీ పెనాల్టీ డిమాండ్‌ను మెటా తీవ్రంగా ఖండించింది. సోషల్ మీడియా అడిక్షన్ అనేది అధికారికంగా ఎలాంటి మానసిక వ్యాధి కాదని, తాము కావాలనే లూప్స్ క్రియేట్ చేశామనడం అబద్ధమని వాదించింది. యువత రక్షణ కోసం తాము ఇప్పటికే ఎన్నో సేఫ్టీ ఫీచర్లను తీసుకొచ్చామని, ఈ భారీ జరిమానా డిమాండ్‌కు ఎలాంటి బలమైన ఆధారం లేదని కంపెనీ స్పష్టం చేసింది. మెటా ఇలాంటి ఆరోపణలు ఎదుర్కోవడం ఇదే మొదటిసారి కాదు. గతంలో న్యూ మెక్సికోలో జరిగిన ట్రయల్‌లో జ్యూరీ మెటాకు 375 మిలియన్ డాలర్ల జరిమానా విధించింది. అమెరికాలో వేలాది కుటుంబాలు, పాఠశాలలు మెటాతో పాటు టిక్‌టాక్, యూట్యూబ్, స్నాప్‌చాట్ కంపెనీలపై కోర్టుల్లో పోరాడుతున్నాయి. ఒకవేళ ఆగస్టులో జరగబోయే విచారణలో కోర్టు గనుక ఈ రాష్ట్రాలకు అనుకూలంగా తీర్పు ఇస్తే..టెక్నాలజీ ఇండస్ట్రీ చరిత్రలోనే ఇంతపెద్ద మొత్తంలో పెనాల్టీ డిమాండ్ చేయడం ఇదే తొలిసారి అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.


# ఇరాన్‌పై అమెరికా వార్..
# చమురు ధరలు క్రాష్..?




అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు మళ్లీ మండిపోతున్నాయి. జరిగిన ట్రేడింగ్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు ఏకంగా 3 శాతం మేర పెరిగాయి. చమురు ధరలు ఇలా వరుసగా రెండో రోజు కూడా పెరగడం గమనార్హం. ఇరాన్‌పై అమెరికా సైన్యం జరిపిన దాడులు, కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘనకు దారితీయడమే ఇందుకు ప్రధాన కారణమని రాయిటర్స్ నివేదిక స్పష్టం చేసింది. హోర్ముజ్ జలసంధి గుండా ప్రయాణిస్తున్న మూడు వాణిజ్య నౌకలపై ఇరాన్ డ్రోన్ దాడులకు తెగబడటంతో.. దానికి ప్రతిస్పందనగా మంగళవారం అమెరికా సెంట్రల్ కమాండ్ ఇరాన్ సైనిక స్థావరాలపై పలు దాడులు చేసినట్లు ప్రకటించింది. ఈ తాజా భౌగోళిక–రాజకీయ ఉద్రిక్తతలు అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌ను ఒక్కసారిగా వేడెక్కించాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు భారీగా పెరిగాయి. బ్రెంట్ ముడి చమురు బ్యారెల్‌కు 76 డాలర్ల మార్కును అధిగమించిందని డేటా చూపిస్తోంది. బుధవారం, గల్ఫ్ ముడి చమురు ట్రేడింగ్ సెషన్‌లో 76.25 డాలర్ల మార్కును దాటి, దాదాపు 3 శాతం పెరిగి బ్యారెల్‌కు 76.09 డాలర్లకు చేరుకుంది. జూలై 6న, బ్రెంట్ ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 72 డాలర్ల కంటే తక్కువగా ముగిశాయి. అదే సమయంలో, యూఎస్ ముడి చమురు ధరలు కూడా పెరిగాయి. జూలై 6 నుంచి చిఎ ధరలు బ్యారెల్‌కు దాదాపు 4 డాలర్లు పెరిగి, 72.50 డాలర్ల మార్కును అధిగమించాయని డేటా చూపిస్తోంది. ప్రస్తుతం, ధరలు దాదాపు 3 శాతం పెరిగి బ్యారెల్‌కు 72.37 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతున్నాయి. వాణిజ్య నౌకలపై ఇరాన్ దాడులు జరిపిన నేపథ్యంలో, ఆ దేశం ముడి చమురు అమ్మకాలను అనుమతించే సాధారణ లైసెన్సును అమెరికా రద్దు చేయడంతో ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో వాటి ధరలు పెరిగాయి. వాణిజ్య నౌకలపై దాడులకు ఇరాన్ కారణమని ఖతార్ ఆరోపించింది. ఈ దాడులకు గురైన నౌకలలో ఖతార్‌కు చెందిన ట్యాంకర్ 'అల్ రెకాయత్' కూడా ఉంది. డ్రోన్ దాడి కారణంగా ఆ నౌక ఇంజన్ రూమ్‌లో మంటలు చెలరేగాయి. అయితే ప్రస్తుతం సిబ్బంది సురక్షితంగా ఉన్నారని ఖతార్ తెలిపింది. సౌదీ జెండా కలిగిన 'వెడయాన్' అనే సూపర్‌ట్యాంకర్ కూడా ఒమన్ సమీపంలో దెబ్బతిన్నట్లు సమాచారం.

నౌక నష్టానికి గల కారణం స్పష్టంగా తెలియరాలేదు. అంతర్జాతీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రస్తుతానికి భారతదేశంలో పెట్రోల్, డీజిల్ ధరలలో ఎటువంటి మార్పు లేదని క్రేంద్రం స్పష్టం చేసింది. దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలలో చివరిసారిగా మార్పు వచ్చింది, అది ఇంధన ధరల పెరుగుదలే జరిగినప్పుడే అని వెల్లడించింది. తాజా ఐఓసీఎల్ డేటా ప్రకారం.. ఢిల్లీలో పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు వరుసగా రూ.102.12, రూ.95.20గా ఉన్నాయి.

# ఏపీలో డిప్లమెటిక్ పాలిటిక్స్...




**విజయవాడ,** : రాజకీయాల్లో నాయకులకు వ్యక్తిగత అహం, సిద్ధాంత భేషజాలు ఉండటం సాధారణం. అయితే, ప్రజాస్వామ్యంలో అధికారం దక్కినప్పుడు వ్యక్తిగత ఆత్మగౌరవం కంటే తన్ను నమ్మి ఓటేసిన కోట్ల మంది ప్రజల ప్రయోజనాలు, రాష్ట్ర పునరుద్ధరణే ముఖ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన పరిపాలనా శైలి ద్వారా స్పష్టం చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీని ఆయన పదే పదే ప్రశంసించడం, వికసిత భారత్ 2047 లక్ష్య సాధనలో మోదీ నాయకత్వాన్ని బలపరచడంపై రాజకీయ ప్రత్యర్థులు, నెటిజన్లలో కొంత మంది విమర్శలు గుప్పిస్తున్నప్పటికీ.. ఆ విమర్శలను ఏమాత్రం లెక్కచేయకుండా చంద్రబాబు ముందుకు సాగుతున్నారు. పైకి కనిపించే ఈ ప్రశంసలు వెనుక అత్యంత పటిష్టమైన కోఆపరేటివ్ ఫెడరలిజం వ్యూహం దాగి ఉందని అనుకోవచ్చు. 2024లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చే నాటికి ఏపీ ఆర్థికంగా, పరిపాలనాపరంగా తీవ్ర సంక్షోభంలో మునిగిపోయింది. రాష్ట్ర బడ్జెట్ లోటు, అప్పుల భారం, నిలిచిపోయిన రాజధాని అమరావతి నిర్మాణం, అటకెక్కిన పోలవరం ప్రాజెక్టును మళ్లీ గాడిలో పెట్టాలంటే కేంద్ర ప్రభుత్వ పూర్తి స్థాయి మద్దతు, ప్రత్యక్ష ఆర్థిక నిధుల కేటాయింపు అత్యంత ఆవశ్యకం. ఈ క్రమంలో కేంద్రంతో సఖ్యతగా ఉంటూనే రాష్ట్రానికి రావాల్సిన ప్రతి రూపాయిని రాబట్టుకోవడం చంద్రబాబు అనుసరిస్తున్న వ్యూహాత్మక రాజకీయ లౌక్యం.ఈ లౌక్యానికి తగ్గ ఫలితాలు ఇప్పటికే క్షేత్రస్థాయిలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. అమరావతి రాజధాని నిర్మాణానికి ప్రపంచ బ్యాంక్ సాయంతో పాటు కేంద్రం ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీలు, గ్రాంట్లు విడుదల చేయడం, పోలవరం ప్రాజెక్టు సవరించిన అంచనాలకు ఆమోదం తెలపడం, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణ ప్యాకేజీలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం వంటి కీలక పురోగతులు కేంద్ర-రాష్ట్రాల మధ్య ఉన్న సానుకూల సంబంధాల వల్లే సాధ్యమయ్యాయి. ప్రధాని మోదీకి, కేంద్ర కేబినెట్‌కు పదే పదే కృతజ్ఞతలు చెప్పడం ద్వారా చంద్రబాబు కేంద్ర నిధుల ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా మార్గం సుగమం చేసుకుంటున్నారు.మరోవైపు, ప్రతిపక్షాల విమర్శల నరేటివ్‌ను గమనిస్తే.. గతంలో 2018లో ధర్మపోరాటం పేరుతో మోదీపై చంద్రబాబు చేసిన ఘాటు విమర్శల వీడియోలను సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తూ రాజకీయ ఆత్మవంచన గా అభివర్ణించే ప్రయత్నం చేస్తున్నాయి. కానీ, 2019 నుండి 2024 వరకు కేంద్రంతో విభేదించి రాష్ట్రం సాధించిందేమీ లేదని, తీవ్రంగా నష్టపోయిందని గ్రహించిన చంద్రబాబు.. గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకున్న రాజకీయ పరిపక్వతను ప్రదర్శిస్తున్నారు. కేంద్రంతో ఘర్షణ వైఖరి కంటే చర్చలు-లబ్ధి విధానమే ఏపీకి మేలనే స్పష్టమైన అంచనాతో ఆయన వ్యవహరిస్తున్నారు. ఢిల్లీ పెద్దలతో ఈ సఖ్యత కేవలం నిధులకే పరిమితం కాకుండా.. విశాఖ-రాయపూర్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే, రైల్వే జోన్ పనులు వేగవంతం కావడం, ఐఐటీ, ఎన్ఐటీ వంటి జాతీయ విద్యాసంస్థలకు కేంద్ర గ్రాంట్లు పెరగడం, కొత్త పారిశ్రామిక కారిడార్ల కేటాయింపుల్లో ఏపీ ప్రాధాన్యత పెరగడం వంటి దీర్ఘకాలిక లాభాలను తెచ్చిపెడుతోంది. జాతీయ స్థాయిలో ఎన్డీఏ ప్రభుత్వంలో టీడీపీ అత్యంత కీలక భాగస్వామిగా ఉన్న తరుణంలో.. ఆ రాజకీయ ప్రభావాన్ని వ్యక్తిగత ఇమేజ్ కంటే రాష్ట్ర ఆర్థిక పునర్నిర్మాణానికి ఇంధనంగా వాడుకోవడమే చంద్రబాబు బ్రాండ్ డిప్లొమసీగా అనుకోవచ్చు. విమర్శలను స్వీకరిస్తూనే, వాటిని అధిగమించి అమరావతి సమగ్ర నిర్మాణం, పోలవరం పూర్తి, పరిశ్రమల తరలింపు ద్వారా యువతకు ఉపాధి కల్పించడమే తమ ప్రాథమిక లక్ష్యమని చంద్రబాబు ప్రభుత్వం భావిస్తోంది. విమర్శకులు సెటైర్లు వేసినా, సోషల్ మీడియాలో మీమ్స్ వచ్చినా.. రాష్ట్రానికి చేకూరే నిధులు, అభివృద్ధి ప్రాజెక్టులే రేపటి రోజున తమ సమర్థతకు నిదర్శనంగా నిలుస్తాయని ఆయన విశ్వసిస్తున్నారు. వ్యక్తిగత రాజకీయ అహాన్ని పక్కనపెట్టి రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా చంద్రబాబు నాయుడు నడుపుతున్న ఈ డిప్లొమాటిక్ పాలిటిక్స్ ఏపీ రాజకీయ చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయంగా భావిస్తున్నారు.

# దక్షిణ కోస్తా అభివృద్ధికి కొత్త అక్షమా



**గుంటూరు,** : దక్షిణ కోస్తా అభివృద్ధి గురించి మాట్లాడేటప్పుడు నీటి వనరులు, వ్యవసాయం, పోర్టులు, పారిశ్రామిక అవకాశాల గురించి ఎంత చెప్పినా, గత దశాబ్దంలో ఈ ప్రాంత భవిష్యత్తుపై అత్యధిక చర్చకు దారితీసిన అంశం మాత్రం అమరావతి . అయితే అమరావతి గురించి జరిగిన చర్చల్లో చాలా వరకు రాజకీయ వాదోపవాదాలే ప్రధానంగా నిలిచాయి. అభివృద్ధి కోణంలో దాని పాత్ర ఏమిటి? ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం ఎంత? అనే ప్రశ్నలు మాత్రం చర్చకు రాకుండా ఇప్పటికీ ప్రశ్నలుగానే మిగిలిపోయాయి. రాజధాని అంటే కేవలం శాసనసభ, సచివాలయం, ప్రభుత్వ కార్యాలయాల సముదాయం కాదు. పరిపాలన, విధాన రూపకల్పన, పెట్టుబడులు, విద్య, వైద్యం, సేవారంగం, సాంకేతిక రంగాలు పరస్పరం అనుసంధానమయ్యే కేంద్రం. ప్రపంచంలోని అనేక ప్రణాళికాబద్ధ నగరాల అనుభవం కూడా ఇదే విషయాన్ని చెబుతోంది.ఒక సమర్థవంతమైన రాజధాని తన సరిహద్దులకే అభివృద్ధిని పరిమితం చేయకుండా, చుట్టుపక్కల ప్రాంతాల ఆర్థిక కార్యకలాపాలకు కూడా కొత్త ఊపును అందించగలగాలి. ఆ కోణంలో చూస్తే, అమరావతి విజయాన్ని నిర్మించిన భవనాల సంఖ్యతో కొలవడం సరైన ప్రమాణం కాదు. ప్రభుత్వ సంస్థలు ఎంత స్థిరంగా పనిచేస్తున్నాయి? ప్రైవేట్ పెట్టుబడులను ఎంతవరకు ఆకర్షించగలిగింది? సేవారంగం ఎంత విస్తరించింది? విద్యా, వైద్య సంస్థలు ఎంత వేగంగా అభివృద్ధి చెందాయి? నైపుణ్యాధారిత ఉద్యోగాలకు ఎంత మేర అవకాశాలు సృష్టించబడ్డాయి?... ఈ ప్రశ్నలే అమరావతి అభివృద్ధి విలువను నిర్ణయిస్తాయి.ఒక రాజధాని నగరం నిర్మాణం అంటే ప్రభుత్వ కార్యాలయాలను ఒక చోటుకి తరలించడం మాత్రమే కాదు. ఒకచోట కేంద్రీకృతం చేయడమే కాదు. పరిపాలనా వ్యవస్థ స్థిరపడిన చోట నిర్ణయాల వేగం పెరుగుతుంది. ప్రభుత్వ శాఖలు, నియంత్రణ సంస్థలు, న్యాయవ్యవస్థ, ప్రజా సేవలకు సంబంధించిన అనేక సంస్థలు ఒకదానితో మరొకటి సమన్వయంతో పనిచేసే అవకాశం ఏర్పడుతుంది. దాని ప్రభావం క్రమంగా ప్రభుత్వ వ్యవస్థను దాటి ప్రైవేట్ పెట్టుబడులు, సేవారంగం, ఉపాధి అవకాశాల వరకు విస్తరిస్తుంది. అందుకే ఒక రాజధాని నగర విజయాన్ని నిర్మించిన భవనాల సంఖ్యతో కాదు; అక్కడ ఏర్పడిన సంస్థల బలంతో కొలవాలి.దక్షిణ కోస్తా అభివృద్ధి కథలో అమరావతి ఒక ప్రత్యేక అధ్యాయం. దీనిని కేవలం ప్రభుత్వ కార్యాలయాల సమాహారంగా చూస్తే దాని పూర్తి విలువ అర్థం కాదు. ఒక రాజధాని నగరం పరిపాలనకు కేంద్రంగా మారవచ్చు. కానీ విద్య, వైద్యం, పరిశోధన, సాంకేతికత, సేవారంగం కలిసినప్పుడే అది ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థను కొత్త దిశగా నడిపిస్తుంది. సుమారు 217 చదరపు కిలోమీటర్ల (దాదాపు 53,700 ఎకరాల) రాజధాని నగర ప్రాంతం దీర్ఘకాలిక దృష్టితో రూపొందించబడింది.పరిపాలనతో పాటు నివాసం, విద్య, ఆరోగ్యం, వ్యాపారం, పరిశోధన, సేవారంగం పరస్పరం అనుసంధానమయ్యే నగర నమూనాను ఇది లక్ష్యంగా పెట్టుకుంది. భవిష్యత్ దృష్టిలో క్వాంటమ్ వ్యాలీ ప్రతిపాదన అమరావతిని క్వాంటమ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధస్సు, డీప్ టెక్నాలజీ, ఆధునిక పరిశోధనల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని ప్రతిబింబిస్తోంది. ఇక అనుసంధానం కూడా అంతే కీలకం. సుమారు 189 కిలోమీటర్ల ప్రతిపాదిత అమరావతి ఔటర్ రింగ్ రోడ్ విజయవాడ?గుంటూరు?తెనాలి పట్టణ సముదాయాన్ని విస్తృత ప్రాంతీయ ఆర్థిక వలయంగా అనుసంధానించే సామర్థ్యాన్ని కలిగి ఉంది.అదే విధంగా ప్రతిపాదిత విజయవాడ?అమరావతి మెట్రో కారిడార్ (సుమారు 35?38 కి.మీ.) విద్య, ఉపాధి, సేవారంగాన్ని మరింత దగ్గర చేసే పట్టణ రవాణా వ్యవస్థగా రూపుదిద్దుకుంటోంది. అయితే అమరావతి విజయాన్ని భవనాల సంఖ్య నిర్ణయించదు. విద్యార్థులను ఆకర్షించే విశ్వవిద్యాలయాలు, ప్రపంచస్థాయి వైద్య సేవలు, పరిశోధన సంస్థలు, స్టార్టప్ ఎకోసిస్టమ్, నాలెడ్జ్ ఎకానమీ, వాటిని కలిపే రవాణా వ్యవస్థ?ఇవన్నీ కలిసినప్పుడే అది ప్రాంతీయ అభివృద్ధి కేంద్రంగా నిలుస్తుంది.ఏ ప్రాంతమైనా శాశ్వత అభివృద్ధిని సాధించాలంటే భౌతిక మౌలిక సదుపాయాలు మాత్రమే సరిపోవు. విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, వైద్య కళాశాలలు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు సమాంతరంగా ఎదగాలి. అలాంటి వ్యవస్థ ఏర్పడినప్పుడే స్థానిక యువతకు నాణ్యమైన విద్య, వైద్య సేవలు అందడంతోపాటు, దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి కూడా ప్రతిభ, పెట్టుబడులు ఆకర్షితమవుతాయి. ఈ కోణంలో చూస్తే, అమరావతి చుట్టూ విద్యా, వైద్య సంస్థల అభివృద్ధి కేవలం రాజధాని అవసరమే కాదు. దక్షిణ కోస్తా మానవ వనరుల నాణ్యతను పెంచే దీర్ఘకాలిక పెట్టుబడిగా కూడా చూడాలి.ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో పోటీ క్రమంగా భూమి, భవనాలు, పరిశ్రమల నుంచి జ్ఞానం, పరిశోధన, సాంకేతికత వైపు మారుతోంది. ఈ నేపథ్యంలో అమరావతిని కేవలం పరిపాలనా కేంద్రంగా కాకుండా నాలెడ్జ్ ఎకానమీకి వేదికగా తీర్చిదిద్దాలనే ఆలోచన ప్రాధాన్యం సంతరించుకుంది. క్వాంటమ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్, సెమీకండక్టర్ పరిశోధన, డీప్-టెక్ స్టార్టప్‌లు, డిజిటల్ సేవలు వంటి రంగాల్లో దీర్ఘకాలిక సామర్థ్యాన్ని పెంచే ప్రయత్నాలు విజయవంతమైతే, అమరావతి దక్షిణ కోస్తా ఆర్థిక నిర్మాణానికి మరో కొత్త కోణాన్ని జోడించే అవకాశం ఉంది. అయితే ఈ ప్రయత్నాల విజయాన్ని ప్రకటనలతో కాదు; సంస్థల స్థాపన, పరిశోధన, పెట్టుబడులు, ఉపాధి సృష్టి వంటి స్పష్టమైన ఫలితాలతోనే కొలవాల్సి ఉంటుంది.ఒక్కటే. దాని అభివృద్ధి ప్రభావం గుంటూరు?కృష్ణా ప్రాంతానికే పరిమితమవుతుందా? లేక తూర్పు గోదావరి నుంచి నెల్లూరు వరకు మొత్తం దక్షిణ కోస్తాలో పెట్టుబడులు, సేవారంగం, విద్య, వైద్య రంగాల విస్తరణకు దోహదపడుతుందా? ఒక రాజధాని నిజమైన విజయాన్ని దాని పరిపాలనా సరిహద్దులు నిర్ణయించవు. దాని ప్రభావం ఎంత విస్తృత ప్రాంతానికి చేరిందన్నదే నిర్ణయిస్తుంది. అమరావతి కూడా అదే ప్రమాణంపై నిలబడాల్సి ఉంటుంది. "అయితే దక్షిణ కోస్తా అభివృద్ధి పటాన్ని మొత్తం ఒకసారి పరిశీలిస్తే, ఒక ఆసక్తికరమైన వ్యత్యాసం కనిపిస్తుంది. గోదావరి డెల్టా నుంచి కృష్ణా, గుంటూరు, నెల్లూరు వరకు అభివృద్ధి ప్రవాహం ఒక దిశలో సాగుతుండగా, మధ్యలో ఉమ్మడి ప్రకాశం జిల్లా మాత్రం మరో ప్రశ్నను మన ముందుంచుతోంది. సహజ వనరులు ఉన్నా, విస్తారమైన భాగం ఉన్నా, ఎందుకు అదే స్థాయి అభివృద్ధి అక్కడ కనిపించలేదు? ఇదే ఇప్పుడు పరిశీలించాల్సిన తదుపరి అధ్యాయం.

# బోరుగడ్డ అనిల్ మెరుపు దీక్ష



**గుంటూరు,** : తాడేపల్లిలోని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నివాసం ముందు వైసీపీ సానుభూతిపరుడు బోరుగడ్డ అనిల్ కుమార్ సంచలన ఆందోళనకు దిగారు. తనను పార్టీ కార్యాలయం లోపలకు అనుమతించడం లేదని నిరసన వ్యక్తం చేశారు. అంతేకాకుండా పార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ మాజీ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలతో అందరికీ షాక్ ఇచ్చారు. తాను వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అభిమాని అని, ఆయన కోసం పనిచేసిన తనకు పార్టీలో కనీస గౌరవం లేకుండా చేస్తున్నారని బోరుగడ్డ ఫైర్ అయ్యారు. జగన్ కోసం పనిచేసిన తనపై 22 కేసులు నమోదు చేశారని, తన కంపెనీలు మూసివేతకు గురయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. తన భార్యతో కలిసి జగన్ నివాసం వద్ద బోరుగడ్డ బైఠాయించడంతో కలకలం చెలరేగింది. వైసీపీ అధినేత జగన్ రెడ్డి నివాసం, పార్టీ కేంద్ర కార్యాలయం ముందు అనూహ్యంగా బోరుగడ్డ అనిల్ కుమార్ భార్యతో కలిసి బైఠాయించడం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వైసీపీ అభిమానిగా ఎన్నో త్యాగాలు చేసిన తాను అధినేతను కలుస్తానంటే పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అంతేకాకుండా సజ్జల కోటరీతో తనను రౌడీషీటర్ అంటూ ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. తనపై రౌడీషీట్ లేదని హైకోర్టు చెప్పినా, వైసీపీ అధికార ప్రతినిధి కారుమూరి వెంకట్ రెడ్డి మాత్రం బోరుగడ్డ రౌడీషీటర్ అంటూ మాట్లాడుతున్నారని, ఆయనకు నోటీసులు పంపానని వెల్లడించారు. ఈ సమయంలో గతంలో తాను కారుమూరు వెంకటరెడ్డితో మాట్లాడిన ఫోన్ కాల్ ఆడియోను మీడియాకు వినిపించారు తాను పార్టీ కోసం కష్టపడ్డానని, 9 నెలలు జైలులో ఉన్నానని అయినా తనను పార్టీ ఆఫీసులోకి రానీయడం లేదన్నారు. దళితులు మా మేనమామలు అని చెప్పే జగన్ రెడ్డి ఈ విషయంలో కల్పించుకోవాలని డిమాండ్ చేశారు. తనపై సజ్జల రామకృష్ణారెడ్డి కుట్ర పన్నుతున్నారని, ఈ విషయాలు ఏవీ ఆయనకు తెలియవని ఆరోపించారు. తమకు జగన్ రెడ్డి మాత్రమే నాయకుడు అని, సజ్జల నాయకుడు కాదని వ్యాఖ్యానించారు. ఇస్త్రీ బట్టలు వేసుకుని పార్టీ కార్యాలయంలో కూర్చునే సజ్జలకు ఇక్కడ పనేమీ లేదన్నారు. తమలాంటి వారు పార్టీ కోసం కష్టపడుతున్నామని, కేసులు పెట్టించుకుని రోడ్డు మీదపడ్డామని వాపోయారు. జగన్ సతీమణి భారతి, తల్లి విజయమ్మను అవమానించారనే తాను బయటకు వచ్చానని, అయినా అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఆఫీసుకు రమ్మని నాలుగు గంటలు కూర్చోబెట్టారని అయినా జగన్ రెడ్డిని కలవనీయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, వైసీపీ అభిమానిగా చెప్పుకుంటున్న బోరుగడ్డ ఆకస్మికంగా నిరసనకు దిగడంతో తాడేపల్లిలోని మాజీ ముఖ్యమంత్రి జగన్ నివాసం వద్ద కలకలం చెలరేగింది. అంతేకాకుండా పార్టీలో జగన్ తర్వాత ఎక్కువ ప్రాధాన్యం ఉండే పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జలపై అత్యంత తీవ్ర వ్యాఖ్యలతో బోరుగడ్డ విమర్శలు గుప్పించడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అవుతోంది. ఎన్నడూలేని విధంగా బోరుగడ్డ ఇలా ఆందోళనకు దిగడం వెనుక కారణాలు ఏంటి అనే చర్చ ఎక్కువగా జరుగుతోంది. వైసీపీ అధికారంలో ఉండగా, ఆ పార్టీ సానుభూతిపరుడిగా చెప్పుకుంటూ సోషల్ మీడియాలో బోరుగడ్డ చేసిన వ్యాఖ్యలు, ప్రత్యర్థులపై దారుణ దూషణలతో వైసీపీకి తీవ్ర నష్టం జరిగిందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత బోరుగడ్డపై రాష్ట్రవ్యాప్తంగా కేసులు నమోదు కావడం, 9 నెలలు జైలులో ఉండటం తెలిసిందే. ఆ తర్వాత సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ వస్తున్న బోరుగడ్డ ఇప్పుడు యూటర్న్ తీసుకున్నట్లు కనిపిస్తోందని అంటున్నారు. వైసీపీలో తనకు అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తూ ఆయన ఆందోళన చేయడం వెనుక పార్టీపై అసంతృప్తా లేక పార్టీ సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డి వైఖరికి నిరసన అనేది తెలియాల్సివుందని అంటున్నారు

# 1053 కిలోమీటర్ల గ్రేట్ వాల్ ఆఫ్ ఆంధ్ర



**నెల్లూరు,** : వాతావరణ మార్పుల నేపథ్యంలో తీర ప్రాంత జిల్లాలకు ఈ ఏడాది విపత్తుల ముంపు పొంచి ఉందని.. దానిని ఎదుర్కొనేందుకే గ్రేట్ గ్రీన్ వాల్ ప్రాజెక్టును కేంద్రం ప్రతిష్టాత్మకంగా ముందుకు తీసుకెళ్తోందని డీసీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రంలో విస్తరించిన 1053 కిలోమీటర్ల తీర ప్రాంతంలో ఐదు కిలోమీటర్ల వెడల్పున పచ్చదనంతో కూడిన గోడను ఏర్పాటు చేయాలని.. అదే గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అని పవన్ కళ్యాణ్ వివరించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ పర్యావరణ పరిరక్షణ కోసం తీవ్ర స్థాయిలో కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో అడవుల విస్తరణకు, పచ్చదనాన్ని పెంపొందించేందుకు ఎప్పటికప్పుడు వినూత్నంగా ఆలోచిస్తున్నారు. సీడ్ బాల్స్‌తో అడవులను పెంచాలని నిర్ణయించిన పవన్ కళ్యాణ్.. ఇప్పుడు గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టుతో మరోసారి ముందుకొచ్చారు. తీర ప్రాంత పర్యావరణ పరిరక్షణ, కోతుల నివారణ చర్యల్లో భాగంగా ప్రతిష్టాత్మకంగా ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.రానున్న రెండు నెలల్లో గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. గ్రేట్ గ్రీన్ వాల్ లక్ష్య సాధనలో భాగంగా గడిచిన రెండేళ్ల కాలంలో సాధించిన పురోగతికి జాతీయ స్థాయి గుర్తింపు లభించిందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మడ అడవుల విస్తరణలో దేశంలో రెండో స్థానం సాధించేందుకు కృషి చేసిన అధికారులకు ఆయన అభినందనలు తెలిపారు.గ్రేట్ గ్రీన్ వాల్ పనుల పురోగతిపై అటవీశాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది మడ అడవులు ఎంత విస్తీర్ణంలో నాటనున్నారు అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. వీబీ జీ రాంజీ పథకంలో భాగంగా తీర ప్రాంత జిల్లాలకు అదనంగా మరో 70 లక్షల మొక్కలు కేటాయించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.వాతావరణ మార్పుల నేపథ్యంలో దేశవ్యాప్తంగా అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు తలెత్తాయి. ప్రస్తుతం తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్న తీర ప్రాంత జిల్లాలకు విపత్తుల ముప్పు పొంచి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి అసాధారణ వాతావరణ పరిస్థితుల నుంచి మన తీరాన్ని రక్షించుకోవడానికి గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కీలక భూమిక పోషించనుంది.రాష్ట్రంలో విస్తరించిన 1053 కిలోమీటర్ల తీర ప్రాంతం వెట 5 కిలోమీటర్ల వెడల్పున పచ్చదనంతో కూడిన గోడను ఏర్పాటు చేస్తున్నాం. అందులో ఈ ఏడాది 8888 హెక్టార్లలో గ్రీన్ వాల్ విస్తరణకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేశాం. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో వీటి సేకరణ, నాటే ప్రక్రియను పూర్తి చేయాలి. దాదాపు 5,000 హెక్టార్లలో తాటి వనాల ఏర్పాటును ఈ ఏడాది లక్ష్యంగా పెట్టుకున్నాం. కాలువ గట్లు, చెరువులు, తీర ప్రాంతాల్లో తాటి చెట్లు గాలి నిరోధక వ్యవస్థగా నిలుస్తాయి. తాటివనాలు, సామాజికవనాల ఏర్పాటు పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలి" అని పవన్ కళ్యాణ్ తెలిపారు

# కేసుల్లో నేతలు... కిం కర్తవ్యం




విజయవాడ, : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు, మాజీ మంత్రులు, కీలక నేతలు వరుసగా క్రిమినల్ కేసుల్లో ఇరుక్కుని ముందస్తు బెయిళ్ల కోసం హైకోర్టు మెట్లు ఎక్కడం లేదా అజ్ఞాతంలోకి వెళ్లడం ఇప్పుడు అత్యంత చర్చనీయాంశంగా మారింది. మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం భూకబ్జా, డెత్ సర్టిఫికెట్ల ఫోర్జరీ కేసుల విచారణ నెదుర్కొనడం, గుంటూరు మాజీ ఎమ్మెల్యే ముస్తఫా కిడ్నాప్ వివాదంలో చిక్కుకోవడం, మహిళా ఎస్ఐపై దౌర్జన్యం ఆరోపణలతో ఆముదాలవలస ఇన్‌ఛార్జ్ చింతాడ రవికుమార్ అజ్ఞాతంలోకి వెళ్లడం వంటి వరుస ఘటనలు విపక్షాన్ని తీవ్ర ఆత్మరక్షణలో పడేశాయి.ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అరెస్టు అయ్యారు. ఆర్కే రోజా, కైలే అనిల్ కుమార్, విశ్వేశ్వర్ రెడ్డి వంటి కీలక నాయకులు సైతం రకరకాల క్రిమినల్ కేసులు, అరెస్టు భయంతో కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతీకార రాజకీయాలకు పాల్పడుతోందని, వైఎస్సార్‌సీపీ నేతలను భయాందోళనకు గురిచేసేందుకే పోలీసులు, యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తూ అబద్ధపు కేసులు బనాయిస్తున్నారని పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు. అయితే, ప్రస్తుతం వెలుగులోకి వస్తున్న కేసులు ఎక్కువగా రాజకీయాలకు సంబంధం లేనివి. భూక్రమబద్ధీకరణ పత్రాల ఫోర్జరీ, బ్రతికి ఉన్న వ్యక్తిని చనిపోయినట్లు చూపించడం , సివిల్ తగాదాల్లో అపహరణలు , ఆన్-డ్యూటీ మహిళా పోలీసులపై భౌతిక దౌర్జన్యాలు వంటి తీవ్రమైన నాన్-బెయిలబుల్ క్రిమినల్ కేసులు .గత ఐదేళ్ల పాలనలో నియోజకవర్గాల్లో తిరుగులేని ఆధిపత్యం చెలాయించిన నాయకులు, ప్రభుత్వం మారిన తర్వాత కూడా తమ పాత ధోరణినే కొనసాగించడం. స్థానిక అధికార యంత్రాంగంపై భౌతిక దాడికి దిగడం లేదా చట్టవ్యతిరేక భూ లావాదేవీలలో భాగస్వాములు కావడం ద్వారా స్వయంగా కూటమి ప్రభుత్వానికి లీగల్ ఆధారాలను అందించి ఉచ్చులో చిక్కుకుంటున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. అదే సమయంలో సానుభూతి కోసం వైఎస్సార్‌సీపీ ఎంచుకున్న వ్యూహాత్మక రాజకీయ బాధితులుగా నిలిచే స్ట్రాటజీ కూడా కావొచ్చని భావిస్తున్నారు. తాము ప్రతిపక్షంలో ఉన్నామని, ప్రభుత్వం కావాలనే కేసులు పెడుతోందని ప్రజల్లో చూపించుకోవడం ద్వారా రాజకీయంగా మైలేజ్ పొందే ప్రయత్నం జరుగుతోందనే అభిప్రాయం ఉంది. అయితే, సివిల్ వివాదాలు, వ్యక్తిగత క్రిమినల్ ఆరోపణలు ఉన్న కేసుల్లో ఈ పొలిటికల్ విక్టిమ్ కార్డ్ సరిగ్గా పనిచేయదన్న అభిప్రాయం కూడా వినిపిస్తోంది. సామాన్య ప్రజలు భూకబ్జాలు, కిడ్నాప్ కేసులను పొలిటికల్ వెండెట్టాగా చూడటానికి సిద్ధంగా లేకపోవడమే వైఎస్సార్‌సీపీ నరేటివ్‌కు అతిపెద్ద అడ్డంకిగా మారిందని అంటున్నారు. ఈ వరుస అరెస్టులు, ముందస్తు బెయిళ్ల కొట్టివేత పరిణామాలు వైఎస్సార్‌సీపీ కేడర్‌ను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. నియోజకవర్గ స్థాయిలో నడిపించే ప్రధాన నాయకులే రోజులు, వారాల తరబడి అజ్ఞాతంలోకి వెళ్లడం లేదా కోర్టుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తుండటంతో స్థానిక శ్రేణుల్లో నాయకత్వ శూన్యత ఏర్పడుతోంది. ద్వితీయ శ్రేణి నాయకులు కనీసం నిరసన ప్రదర్శనలు చేసేందుకు కూడా వెనకడుగు వేసేలా ఈ చట్టపరమైన చర్యలు మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో వైఎస్సార్‌సీపీ తన డిఫెన్సివ్ మైండ్‌సెట్ నుండి బయటపడటం అత్యంత క్లిష్టంగా మారనుంది. చట్టబద్ధమైన నేరాలకు, రాజకీయ కక్షసాధింపు చర్యలకు మధ్య వ్యత్యాసాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో వైఎస్సార్‌సీపీ లీగల్, మీడియా విభాగాలు విఫలమవుతున్నాయని స్పష్టమవుతోంది. సరైన క్రిమినల్ రక్షణ ప్రణాళికలు లేకుండా, అధిష్ఠానం ఇచ్చే రాజకీయ హామీలను మాత్రమే నమ్ముకుని క్షేత్రస్థాయిలో దూకుడు ప్రదర్శిస్తున్న ఇన్‌ఛార్జ్‌లు చివరకు న్యాయపరమైన సంక్షోభంలో మునిగిపోతున్నారన్న అభిప్రాయం ఎక్కువగా ఆ పార్టీలో వినిపిస్తోంది.

# ప్రభుత్వ ఏరియా వైద్యశాల అభివృద్ధికి చర్యలు

## -ఆసుపత్రి అభివృద్ధి సంఘం సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట: పల్నాడు జిల్లా నరసరావుపేట ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఆసుపత్రి అభివృద్ధి సంఘం సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నరసరావుపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేశారన్నారు. ప్రస్తుతం దాదాపు 200 పడకలతో అన్ని విభాగాల్లో సర్జరీలు, ఓపీ సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ నెలలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పర్యటన ఉన్న నేపథ్యంలో ఆసుపత్రికి అవసరమైన మౌలిక సదుపాయాలపై చర్చించి మంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకే హెచ్ డి ఎస్ సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పాత ఏరియా ఆసుపత్రి భవనాలను తొలగించి అక్కడ తల్లీబిడ్డల ఆరోగ్య సముదాయం నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఇందుకు ఇప్పటికే నాబార్డు ద్వారా రూ.55 కోట్ల నిధులు మంజూరయ్యాయని, మంత్రి పర్యటన తర్వాత నిర్మాణ ప్రణాళికలను ఖరారు చేస్తామన్నారు. అలాగే రోగులకు తాగునీటి సరఫరా, రెస్ట్ రూమ్స్ ఏర్పాటుకు సమావేశంలో తీర్మానం చేసినట్లు తెలిపారు. కలెక్టర్ పర్యవేక్షణలో ఈ పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.

## అందుకే ఆమిర్‌ను గమనించలేదు...



బాలీవుడ్ కథానాయకప్రీతి జింటా, ఆమిర్ ఖాన్‌ను పట్టించుకోలేదనే వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ వీడియోపై ప్రీతి జింటా స్పందిస్తూ.. "క్లిక్‌బైట్ కోసం ఇలాంటి పనులు చేయడం మంచిది కాదు. నేను లోపల కొన్ని షాట్స్ షూట్ చేయాలనే తొందరలో, అలాగే 'బట్వారా 1947' ప్రమోషన్స్ కోసం ఫ్లైట్ అందుకోవాలనే కంగారులో ఉన్నాను. అందుకే ఆమిర్‌ను గమనించలేదు. ఒకవేళ మీ ఉద్దేశం ఏదైనా ప్రతికూలతను ప్రచారం చేయడమే అయితే ఇకపై నేను ఆగి ఫొటోలు దిగుతానని మాత్రం ఆశించవద్దు. ఆమిర్ పట్ల నాకు ఎంతో ప్రేమ, గౌరవం ఉన్నాయి. కాబట్టి ఇలాంటి ప్రచారం చేయడం మంచి పద్ధతి కాద"ని ఆమె అన్నారు. బాలీవుడ్ కథానాయకుడు ఆమిర్ ఖాన్ నిర్మాణ సంస్థ రూపొందించిన చిత్రం 'బట్వారా 1947'. సన్నీ దేఓల్ ప్రధాన పాత్రలోనటించారు. రాజ్‌కుమార్ సంతోషి దర్శకత్వం వహించా రు. ప్రీతిజింటా, షబానా ఆజ్మీ తదితరులు కీలక పాత్రలు పోషిం చారు.ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ సినీప్రియుల్ని ఆక ట్టుకుంది.

## 'ఆంథ్రో డ్రీమ్స్' ప్రత్యేక ప్రదర్శన...



చిత్ర దర్శకురాలు మీన లాంగ్‌జామ్ రూపొందించిన 'ఆంథ్రో డ్రీమ్స్' డాక్యుమెంటరీ ప్రత్యేక ప్రదర్శనను హైదరాబాద్‌లో నిర్వహించారు. మహిళా ఫొటోగ్రాఫర్లు, విజువల్ స్టోరీటెల్లర్స్ కోసం ఏర్పాటైన హర్‌ఫోకస్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో, షెపర్డ్స్ స్టోరీస్ సాంస్కృతిక వేదిక సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. హర్‌ఫోకస్‌ను స్పందన కోటేశ్వరమ్మ, కీర్తి సంగు, హృదయ పణుగటి, ప్రేరికా ఎం కలిసి స్థాపించారు.మణిపూర్‌లోని ఆంథ్రో గ్రామానికి చెందిన 66 ఏళ్ల లైబీ అనే మహిళ, గ్రామీణ ప్రాంతాల్లో బాలికల ఫుట్‌బాల్‌కు అందించిన ప్రోత్సాహం, ఆమె ప్రయాణం చుట్టూ ఈ డాక్యుమెంటరీ కథ సాగుతుంది. సినిమా ద్వారా మహిళల సంకల్పం, దర్శకురాలు ఆవిష్కరించారు. ప్రదర్శన అనంతరం మీన లాంగ్‌జామ్ ప్రేక్షకులతో ముచ్చటిస్తూ డాక్యుమెంటరీ రూపకల్పన, ఆంథ్రో గ్రామం నేపథ్యం, చిత్రంలోని పాత్రల అనుభవాలు, సినిమా నిర్మాణ సమయంలో ఎదురైన అనుభవాలను పంచుకున్నారు. మహిళల కథలను, ప్రాంతీయ సంస్కృతులను, విభిన్న జీవిత అనుభవాలను డాక్యుమెంట్ చేసి వాటిని విస్తృత ప్రేక్షకులకు చేరువ చేయాలనే ఉద్దేశంతో హర్‌ఫోకస్ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తోంది.

## మాలో ఛాన్స్ కొట్టేసిన మీనాక్షి చౌదరి?



మెగాస్టార్ చిరంజీవి హీరోగా బాబీ కొల్లి దర్శకత్వంలో ప్రస్తుతం 'మెగా 158' అనే వర్కింగ్ టైటిల్‌తో ఓ సినిమా రూపొందుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ క్రేజీ న్యూస్ వైరల్‌గా మారింది. ఈ సినిమాలో మోస్ట్ బ్యూటిఫుల్ నటి మీనాక్షి చౌదరి భాగం కాబోతున్నట్లు, ప్రస్తుతం ఆమెతో మేకర్స్ మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. మీనాక్షి ఈ చిత్రంలో హీరోయిన్ పాత్రలో కాకుండా ఓ గెస్ట్ పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం.

ఆమెకు సంబంధించిన సన్నివేశాలు సెకండాఫ్‌లో వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఈ చిత్రంలో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారనే విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించలేదు. దీంతో ఈ సినిమాలో అసలు హీరోయిన్ పాత్ర ఉంటుందా? లేదా? అనే ఆసక్తి కూడా ప్రేక్షకుల్లో నెలకొంది. ఎస్ఎస్ తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాను ఈ ఏడాది డిసెంబర్‌లో విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నట్లు సమాచారం.

## ఆ సంఘటనతో ఆత్మహత్య చేసుకోవాలనుకున్నా



ప్రముఖ హిందీ నటుడు గోవిందా గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఇప్పటివరకు ఎన్నో చిత్రాల్లో అద్భుతమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆయన.. ఎంతోమంది అభిమానులను సంపాదించుకున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న గోవిందా.. తన జీవితంలో ఎదురైన విషాద సంఘటన గురించి, ఆ ఘటన తనపై ఎలాంటి ప్రభావం చూపిందో వివరించారు. గోవిందా మాట్లాడుతూ.. 1996లో తన తల్లి నిర్మలా దేవి మరణించారని, ఆమె మృతితో తాను తీవ్రంగా కృంగిపోయానని తెలిపారు. ఆమె లేని జీవితాన్ని ఎలా కొనసాగించాలో అర్థం కాక, జీవితంపై విరక్తి కలిగిందని చెప్పుకొచ్చారు. ఆ బాధను తట్టుకోలేక ఒకానొక దశలో ఆత్మహత్య చేసుకోవాలని కూడా భావించినట్లు వెల్లడించారు. అమ్మ మరణాన్ని తట్టుకోలేక చనిపోవాలని నర్మదా నది దగ్గరకు వెళ్లాను. నదిలోకి వెళ్తుండగా ఓ సాధువు నన్ను అడ్డుకున్నారు. ఆ సమయంలో నేను ఏం చేస్తున్నానో నాకు అర్థమైంది. నా పిల్లల కోసం బతకాలని నిర్ణయించుకున్నాను. మా తల్లి మరణించిన 10-15 రోజులకు ఆ ఆలోచన నుంచి పూర్తిగా బయటపడ్డానని గోవిందా తెలిపారు. ప్రస్తుతం గోవిందా చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## రిలేషన్‌షిప్‌లో ఉన్నప్పుడు ప్రతి క్షణం ఎంతో భయంగా ఉండేది




టాలీవుడ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ తన గత ప్రేమ జీవితంలో ఎదుర్కొన్న చేదు అనుభవాలను ఓ ఇంటర్వ్యూలో పంచుకుని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు తాను అనుభవించిన టాక్సిక్ రిలేషన్‌షిప్, ఎదుర్కొన్న మానసిక వేదన గురించి చెప్తూ ఎమోషనల్ అయ్యారు. ఆ బంధంలో ఉన్నంత కాలం ప్రతి క్షణం భయంతోనే బతికానని ఆమె తెలిపారు. ఆ రిలేషన్‌లో ఉన్నప్పుడు కనీసం తన సాధారణ పనులు కూడా ప్రశాంతంగా చేసుకోలేకపోయేదాన్ని అని చెప్పారు. ఏదైనా మాట్లాడే ముందు ఎదుటి వ్యక్తి ఎలా స్పందిస్తారో అని మనసులోనే వందసార్లు ప్రాక్టీస్ చేసుకోవాల్సి వచ్చేదని, ప్రతిరోజూ ఒక అనిశ్చితి భయం తనను వెంటాడేదని పేర్కొన్నారు. మనకు తెలియకుండానే చాలా నెమ్మదిగా, నిశ్శబ్దంగా ఆ భయాందోళన లోకి నెట్టబడతామని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తన మాజీ ప్రియుడి వల్ల తాను ఎన్నో మంచి సినిమా ప్రాజెక్ట్‌లను వదులుకోవాల్సి వచ్చిందని చెప్పారు. తన ప్రతి విషయంలోనూ అతడు ప్రత్యక్షంగా, పరోక్షంగా జోక్యం చేసుకునేవాడని తెలిపారు. క్రమంగా తన కుటుంబానికి, స్నేహితులకు తనను పూర్తిగా దూరం చేశాడని అన్నారు. బయటకు వచ్చినప్పుడు ఎవరైనా చూసి ఎలా ఉన్నావు అని ప్రేమగా అడిగితే ఎక్కడ ఏడ్చేస్తానో అని భయపడేదాన్ని అని చెప్పారు. ఎదుటి వ్యక్తి తనకు ఎంత హాని చేస్తున్నా, తన ఎదుగుదలను ఎలా అడ్డుకుంటున్నా ఒకానొక దశలో తన సొంత కుటుంబం నుంచే అతడిని కాపాడుతూ వచ్చానని ఆమె గుర్తు చేసుకున్నారు. అతడి ప్రవర్తన వల్ల చివరకు తన ఆత్మీయులకు, స్నేహితులకు పూర్తిగా దూరమైపోయానని అనుపమ ఎమోషనల్ అయ్యారు. ఆ బంధంలో ఉన్నంత కాలం ప్రతి క్షణం భయంతోనే బతికానని ఆమె తెలిపారు.

## పూనకాలు తెప్పిస్తోన్న 'కాకా' టైటిల్ గ్లింప్స్

బాక్సాఫీస్ వద్ద 'వాల్తేరు వీరయ్య'తో సంచలన విజయం సాధించిన మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్ మళ్లీ రిపీట్ అవుతోంది. ఈ చిత్రంలో అనస్వర రాజన్, నివేథా పేతురాజ్, సునీల్, గెటప్ శ్రీను కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్ 'మెగా-158' నుంచి మెగా అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న బిగ్ అప్‌డేట్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా (ఆగస్ట్ 22న) వచ్చేసింది. ఈ సినిమాకు 'కాకా' అనే వింటేజ్ అండ్ పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేస్తూ గ్రాండ్‌గా టైటిల్ గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. కెవిఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ థమన్ ఎనర్జిటిక్ సంగీతాన్ని అందిస్తున్నారు. విడుదలైన గ్లింప్స్ విషయానికి వెళితే.. ఆక్వా రంగానికి చెందిన 'కె. సత్యం' అనే సూపర్‌వైజర్‌గా చిరంజీవి ఎంట్రీ ఇచ్చే సన్నివేశంతో వీడియో ప్రారంభమవుతుంది. చెన్నై టీమ్‌తో ఫోన్‌లో మాట్లాడుతూ లోడ్ సకాలంలో చేరుతుందని భరోసా ఇవ్వడం, పండుగ టార్గెట్ పేరుతో సునీల్ అడిగిన లీవ్ తిరస్కరించడం లాంటి నేచురల్ సీన్స్‌తో కథపై ఆసక్తి పెరుగుతుంది. గెటప్ శ్రీను విసిరిన స్కూటర్ కీస్ నీటిలో పడిపోగా, ఓ కుక్క తెచ్చిన రిమోట్ మాగ్నెట్ సాయంతో వాటిని తీసే క్రమంలో లోపలి నుంచి తుపాకులు బయటపడడం ఊహించని ట్విస్ట్ ఇస్తుంది.




## ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చిన 'కాటాలన్'..



మలయాళంలో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ చిత్రం 'కాటాలన్'. ఇందులో ఆంటోనీవర్గీస్, సునీల్, దుషారా విజయన్, కబీర్ దుహాన్ సింగ్, జగదీష్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. పాల్ జార్జ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రాన్ని షరీఫ్ ముహమ్మద్ నిర్మించారు. రవి బస్రూర్, అజనీష్ లోకనాథ్ సంగీతం అందించారు.

ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కాటాలన్' తాజాగా ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చింది.

ప్రముఖ ఓటీటీ వేదిక 'మనోరమా మ్యాక్స్‌లో' ఈ సినిమా స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది. మలయాళంతో పాటు తమిళం, కన్నడ భాషల్లోనూ ఈ చిత్రాన్ని ఓటీటీలో అందుబాటులోకి తీసుకువచ్చారు. యాక్షన్, క్రైమ్ అంశాలతో తెరకెక్కిన 'కాటాలన్' బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకుంది.

## నచ్చకపోతే డబ్బులు వాపస్



రాజేంద్ర ప్రసాద్ ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా 'పాంచాలి పంచభర్తృక'. దర్శకుడు గంగ సప్తశిఖర. రాయల్ థ్రోన్ ప్రొడక్షన్స్, ఓం సాయిరాం ఆర్ట్స్ బ్యానర్స్ పై వెంకట్ దుగ్గిరెడ్డి (యూఎస్ఏ), రాజ్ పవన్ శ్రీకాంత్ సెట్టివారి, సాయినాథ్ మణ్యం నిర్మించారు. ఈ నెల 14న ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ గంగ సప్తశిఖర మాట్లా డుతూ,'మా సినిమా ఆద్యంతం మిమ్మల్ని ఎంటర్‌టైన్ చేస్తుంది. దర్శకుడు గంగ సప్తశిఖర. రాయల్ థ్రోన్ ప్రొడక్షన్స్, ఓం సాయిరాం ఆర్ట్స్ బ్యానర్స్ పై వెంకట్ దుగ్గిరెడ్డి (యూఎస్ఏ), రాజ్ పవన్ శ్రీకాంత్ సెట్టివారి, సాయినాథ్ మణ్యం నిర్మించారు. ఈ నెల 14న ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది.

Edited, Printed, Published & Owned by PUSALA SRINIVAS, Printed at D.K. Publications,2-3-691/1/A CPL Main Road, Amberpet, Hyderabad and Published # Do.No. 2-2-1075/20/E/1, Opp. Bathukammakunta, Bagh Amberpet, Hyderabad - 13. Editor : PUSALA SRINIVAS, RNI. NO. APTEL/2008/26737. Cell: 9603754136, 9949653944 E-mail: dkchaatimpu80@gmail.com